CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 76 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శనివారం 22 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :76 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SAT 22 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## రానున్న మూడేళ్లలో 17 లక్షల
# ఇళ్ల నిర్మాణం లక్ష్యం

- అధికారులకు భారీ టార్గెట్ నిర్దేశించిన సీఎం చంద్రబాబు... డీటెయిల్స్ ఇవిగో!
- గృహనిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాల నిర్వహణ
- వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్లను సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశం
- ముస్లిం మైనార్టీలకు అదనంగా రూ. 50 వేల సాయం
- ఎన్టీఆర్ హౌసింగ్ పెండింగ్ బిల్లులపై కేంద్రంతో చర్చించాలని సూచన

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో 'అందరికీ ఇళ్లు' (హౌసింగ్ ఫర్ ఆల్) హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. రానున్న మూడేళ్లలో 17 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించి, పేదలకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి 3 నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో టిడ్కో, గృహనిర్మాణ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఎన్నికల్లో ఇచ్చిన 'హౌసింగ్ ఫర్ ఆల్' హామీని నెరవేర్చే ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు చేయించాం. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసి 2029 జనవరి నాటికి పూర్తి చేయాలి. కూటమి ప్రభుత్వం మొత్తం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మిగిలిన 17 లక్షల ఇళ్లను వచ్చే మూడేళ్లలో పూర్తి చేయాలి. దీనిలో భాగంగా వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్ల సామూహిక గృహప్రవేశాలు జరగాలి" అని దిశానిర్దేశం చేశారు. ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని, త్వరలోనే టిడ్కో, గృహనిర్మాణ శాఖల సిబ్బందితోనూ సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు.

**ప్రజల సంతృప్తే ముఖ్యం**

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని సీఎం స్పష్టం చేశారు. "ప్రస్తుతం జరుగుతున్న లబ్ధిదారుల సర్వేను వేగంగా పూర్తి చేసి, అర్హుల జాబితాను గ్రామాల్లో ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. లబ్ధిదారులు స్థలం కావాలని కోరితే కేటాయించండి... సొంత స్థలం ఉన్నవారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ప్రతి వివరమూ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండాలి" అని చంద్రబాబు ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన

వివరాలు 2లో..

# చంద్రబాబు కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు

- కరవు రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే చంద్రబాబు ధ్యేయమన్న భువనేశ్వరి
- కుప్పానికి కృష్ణా జలాలు తెచ్చి దశాబ్దాల కలను నిజం చేశారని వెల్లడి
- మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపు
- కుప్పం పర్యటనలో భాగంగా తుమ్మిసి చెరువు వద్ద కృష్ణమ్మకు జలహారతి





ఆంధ్రప్రదేశ్‌ను కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, ఆ దిశగా ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు.

వివరాలు 2లో..

# కర్ణాటక సీఎం మార్పు అంశం...

## కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్



- ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్న డీకే శివకుమార్
- గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలో లేదని ఉద్ఘాటన
- కాంగ్రెస్ పార్టీ 140 మంది ఎమ్మెల్యేలు నా వారే అంటూ వ్యాఖ్యలు

వివరాలు 2లో..

# బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం... సీఐడీ విచారణకు హాజరైన శ్రీముఖి, నిధి అగర్వాల్

- లక్డీకాపూల్ సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరైన సినీతారలు
- బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేసిన వారిని విచారిస్తున్న సీఐడీ
- జంగిల్ రమ్మీకి ప్రమోట్ చేసిన శ్రీముఖి



**పెన్ పవర్ డెస్క్:**బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేసిన వ్యవహారం లో ప్రముఖ సినీ తారలు నిధి అగర్వాల్, శ్రీముఖి, అమృతా చౌదరి సీఐడీ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేసిన ప్రముఖులను సీఐడీ

వివరాలు 2లో..

# నా ఆస్తులు జప్తు చేయడం ధర్మం కాదు

## కోర్టులో చెవిరెడ్డి ఆవేదన



- లిక్కర్ స్కాంలో ఆస్తుల జప్తుపై స్పందించిన చెవిరెడ్డి
- మద్యం వ్యాపారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ
- వారసత్వ ఆస్తులను జప్తు చేయడం ధర్మం కాదని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో తన ఆస్తులను, తన కుటుంబ ఆస్తులను జప్తు చేసేందుకు

వివరాలు 2లో..

# కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి

## సీఎం చంద్రబాబుకు జగన్ లేఖ

- ఏపీ ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి
- ట్రైబ్యునల్ ముందు ప్రభుత్వ వాదనలు బలహీనంగా ఉన్నాయని విమర్శ
- తెలంగాణ డిమాండ్లు, ఆల్మట్టి ఎత్తు పెంపుపై తీవ్ర ఆందోళన
- ఒక్క టీఎంసీ నీరు తగ్గినా టీడీపీ ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరిక



**పెన్ పవర్ డెస్క్:**కృష్ణా నదీ జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్-II(కేడబ్ల్యూడీటీ-II) ముందు త్వరలో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో

వివరాలు 2లో..



# పాకిస్థాన్‌లోని కంపెనీలో బాయిలర్ పేలి 16 మంది మృతి


- ఫైసలాబాద్ జిల్లాలో ఉదయం ప్రమాదం
- పరారైన ఫ్యాక్టరీ యజమాని, పోలీసులు అదుపులో మేనేజర్
- శిథిలాల కింద మరికొంతమంది ఉండవచ్చని చెబుతున్న అధికారులు

**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో గల ఒక జిగురు తయారీ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటనలో దాదాపు 16 మంది కార్మికులు మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఈ దుర్ఘటన లాహోర్ నుంచి 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫైసలా బాద్ జిల్లాలో ఉదయం సంభవించింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, శిథిలాల కింద మరికొంతమంది ఉండి ఉండవచ్చని

వివరాలు 2లో..

# ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల... మార్చి 16 నుంచి ఎగ్జామ్స్

- ఏపీలో 2026 పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల
- మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షల నిర్వహణ
- ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షల సమయం
- వివరాలను ప్రకటించిన సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు (BSEAP)



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు (BSEAP) శుక్రవారం ప్రకటించింది. ఈ పరీక్షలను మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్నట్లు బోర్డు వెల్లడించింది. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల

వివరాలు 2లో..

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము


- ఆలయ సంప్రదాయాల ప్రకారం రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన టీటీడీ
- వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించిన రాష్ట్రపతి
- హైదరాబాద్, పుట్టపర్తి కార్యక్రమాలలో పాల్గొననున్న ద్రౌపది ముర్ము

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉదయం పద్మావతి అతిథి గృహం నుంచి బయలుదేరిన ఆమె, తిరుమల సంప్రదాయం ప్రకారం తొలుత శ్రీ భూ వరాహస్వామి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం మహాద్వారం వద్దకు చేరుకున్న రాష్ట్రపతికి టీటీడీ ఛైర్మన్



వివరాలు 2లో..

# మామిడి రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేసింది



- కూటమి ప్రభుత్వం, మోసం కవల పిల్లలని ఎద్దేవా చేసిన రోజా
- మామిడి రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపణ
- ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన రూ.360 కోట్లను ఇప్పించడంలో సర్కారు విఫలమైందని మండిపాటు

వివరాలు 2లో..




# పవన్ వర్సెస్ ముద్రగడ.... సీన్ రిపీట్ అవుతుందా ?

ఏపీ రాజకీయాల్లో ముద్రగడ పద్మనాభం అంటే తెలియని వారు లేరు. కాంగ్రెస్ నుంచి రాజకీయ అరంగేట్రం చేసి తెలుగుదేశం బీజేపీ మళ్ళీ కాంగ్రెస్ ఆ తర్వాత వైసీపీ ఇలా ముద్రగడ పద్మనాభం అర్ధ శతాబ్దం రాజకీయం అంతా సాగింది. ఇక ఆయన తీరు చూస్తే ట్రెడిషనల్ పొలిటీషియన్ కాదని అంటారు. ఆయన ఒక బలమైన సామాజిక వర్గం ఆకాంక్షల సాధన కోసం పోరు బాట పట్టారు అలా రాజకీయంగా పీక్స్ లో ఉన్న వేళ ఉప ముఖ్యమంత్రి స్థాయి పదవులు అందుకునే చాన్స్ ని సైతం మిస్ చేసుకుని ఆయన తాను అనుకున్న పంథాలోనే ముందుకు సాగారని చెబుతారు.

**పెద్దాయన గా :**

ఇక ముద్రగడ కాపు సామాజిక వర్గంలో పెద్దాయనగా ఈ రోజుకీ గుర్తింపు అందుకుంటునే ఉన్నారు. ఏడు పదుల వయసు చేరువలో ఉన్న ముద్రగడ ఆ మధ్య అంతా అనారోగ్య సమస్యలతో సతమతం అయ్యారు అయితే తాను బాగానే ఉన్నాను అని కూడా ఇటీవల కాలంలో చెప్పారు. జగన్ ని 2029లో సీఎం గా చేయడానికి తన వంతుగా కృషి చేస్తాను అని ముద్రగడ చెప్పి ఉన్నారు ఆయనకు వైసీపీ కూడా పార్టీ అత్యున్నత వేదిక అయిన రాజకీయ వ్యవహారాల కమిటీలో చోటు కల్పించింది. ఇక ముద్రగడ కుమారుడు గిరికి ప్రత్తిపాడు సీట్లో ఇంచార్జి గా నియమించింది.

**పవన్ మీదకే అస్త్రం :**

అయితే వైసీపీ అధినాయకత్వం గోదావరి జిల్లాలో క్రమంగా మారుతున్న సామాజిక రాజకీయ పరిణామలను దృష్టిలో ఉంచుకుని ముద్రగడ కుటుంబం మీదనే పెను భారం పెడుతున్నట్లుగా ప్రచారం సాగుతోంది. ముద్రగడ కుమారుడు గిరిని ప్రత్తిపాడు కంటే కూడా పిఠాపురం నుంచి పోటీ చేయించే ఆలోచనలో వైసీపీ హైకమాండ్ ఉందని అంటున్నారు. ముద్రగడకు పిఠాపురంలోనూ పట్టు ఉంది. ఆయన అనుచర వర్గం పెద్ద ఎత్తున పిఠాపురంలో ఉంది. దాంతో కుమారుడికి టికెట్ ఇస్తే ముద్రగడ రంగంలోకి దిగితే ఇక పిఠాపురంలో వైసీపీ రాజకీయం నల్లేరు మీద నడక మాదిరిగా సాగిపోతుంది అని కొత్త ఆలోఅనలు వైసీపీ పెద్దలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు.

**ఆమె అవుట్ :**

ఇక ప్రస్తుతం పిఠాపురం వైసీపీ ఇంచార్జిగా ఉన్న వంగా గీత పెర్ఫార్మెన్స్ మీద వైసీపీ పెద్దలు పెదవి విరుస్తున్నారు అని అంటున్నారు. మరో వైపు వంగా గీత సైతం తనకు పిఠాపురం అసెంబ్లీ సీటు వద్దని వేరే చోటకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారని కూడా ప్రచారంలో ఉంది. అయితే ఆమెకు ఇంకో చోట చాన్స్ ఇస్తారా లేదా అన్నది పక్కన పెడితే పిఠాపురంలో మాత్రం వంగా గీత అవుట్ అయినట్లే అని అంటున్నారు. ముద్రగడ పద్మనాభం ఫ్యామిలీనే ఈసారి రంగంలోకి దించి పవన్ కళ్యాణ్ ని దెబ్బ కొట్టాలని మాస్టర్ స్కెచ్ గీస్తున్నారు అని అంటున్నారు.

**మోజు తీరిపోతుందనా :**

పవన్ కళ్యాణ్ రొటీన్ రెగ్యులర్ పొలిటీషియన్ కాదని వైసీపీ భావిస్తోంది. ఆయన మీద మోజుతో 2024 ఎన్నికల్లో గెలిపించారని ఇప్పటికే కాపులలో అంతర్మథనం మొదలైందని కూటమి పాలన పట్ల అసంతృప్తి కూడా నెమ్మదిగా పెరుగుతోందని అది కాస్తా 2029 ఎన్నికల నాటికి పీక్స్ కి చేరుకుంటుందని అంచనా వేస్తోంది. అలా కనుక జరిగితే మాత్రం పిఠాపురంలో ఫ్యాన్ గిర్రున తిరిగే అవకాశాలు కూడా కొట్టి పారేయలేమని అంటున్నారు. ఒక వేళ అది జరగకపోయినా గట్టి పోటీ ఇచ్చి అయినా పవన్ ని కట్టడి చేస్తే మిగిలిన నియోజకవర్గాలలో వైసీపీకి అది ఎంతో ఉపయోగంగా ఉంటుందని కూడా భావిస్తున్నారుట. మొత్తానికి పవన్ వర్సెస్ ముద్రగడగా సీన్ ని రిపీట్ చేయాలని ఆరాటపడుతోంది అని అంటున్నారు. మరి దీనికి పెద్దాయన ముద్రగడ ఏ మేరకు స్పందిస్తారు అన్నది కూడా చూడాల్సి ఉంది అని అంటున్నారు.

# సీఐడీ విచారణకు హాజరైన శ్రీముఖి, నిధి అగర్వాల్

- మొదటి పేజి తరువాయి

అధికారులు వరుసగా విచారిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల నటులు విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్‌లను సీఐడీ అధికారులు విచారించారు. యాప్స్‌ను ప్రమోట్ చేసిన వారిని సీఐడీ వరుసగా విచారణకు పిలుస్తోంది. హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి వీరు విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ యువత ప్రాణాలను బలిగొన్న నేపథ్యంలో, వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులపై కొన్ని నెలల క్రితం కేసు నమోదైంది. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్ అంశంపై దర్యాప్తు జరిపేందుకు ప్రభుత్వం సీఐడీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. శ్రీముఖి జంగిల్ రమ్మీ యాప్‌ను ప్రమోట్ చేయగా, అమృత చౌదరి పలు బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేశారు.

# చంద్రబాబు కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు

- మొదటి పేజి తరువాయి

కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకువచ్చి, ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను సాకారం చేశారని ఆమె కొనియాడారు. తన కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మూడో రోజైన శుక్రవారం ఆమె పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి**

పర్యటనలో భాగంగా నడింపల్లి గ్రామంలోని గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని, వారితో కలిసి కోలాటం ఆడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే గొప్ప సంకల్పంతో చంద్రబాబు గారు డ్వాక్రా సంఘాలను స్థాపించారు. నేడు ఆ మహిళలు వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకుని, వాటిని సకాలంలో చెల్లిస్తూ పారిశ్రామికవేత్తల స్థాయిలో నిలుస్తున్నారు. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరు. మన వల్ల కాదు అనే భావన నుంచి బయటకు రావాలి. ఎదురయ్యే సవాళ్లను పాఠాలుగా స్వీకరించి ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. మహిళల్లోని ప్రతిభను గుర్తించి, వారికి సరైన శిక్షణ ఇచ్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో 'ఎలీప్' సంస్థ చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా మహిళల ఆర్థిక ప్రగతికి టైలరింగ్, మగ్గం, చికెన్ కారీ వర్క్ వంటి రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. నడింపల్లి గ్రామంలో ప్రభుత్వం ద్వారా 198 మందికి పింఛన్లు, టిడ్కో కింద 62 గృహాలు, రూ.1.30 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందని, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందాయని తెలిపారు.

**అభివృద్ధి, సంక్షేమంలో ఏపీ నంబర్ వన్**

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే చంద్రబాబు సంకల్పమని భువనేశ్వరి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. "చంద్రబాబు గారి దూరదృష్టితో కుప్పానికి నీటి కష్టాలు శాశ్వతంగా తీరాయి. కుప్పంలోని ప్రతి గ్రామం పచ్చగా కళకళలాడాలన్నదే ఆయన ఆకాంక్ష. ఇటీవల కుప్పానికి 7 పరిశ్రమలు వచ్చాయి, త్వరలోనే మరో 8 సంస్థలు రానున్నాయి. వీటితో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని ఆమె అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ప్రజలు భయం గుప్పిట్లో

జీవించారని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వేచ్ఛ లభించిందని పేర్కొన్నారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతూ, మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. 'నిజం గెలవాలి' యాత్రలో, ఎన్నికల సమయంలో నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు కుప్పం ప్రజలు చూపిన ఆదరణ, సహకారం మరువలేనిదని, వారి రుణం తీర్చుకోలేనిదని భువనేశ్వరి భావోద్వేగంగా ప్రసంగించారు.

**కృష్ణమ్మకు జలహారతి**

అనంతరం తుమ్మిసి పెద్ద చెరువు వద్ద నిర్వహించిన జలహారతి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కృష్ణా జలాలకు శాస్త్రోక్తంగా పూజలు చేసి హారతి ఇచ్చారు. అంతకుముందు, ఆమె శాంతిపురం నుంచి తుమ్మిసి వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బస్సులోని మహిళా ప్రయాణికులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ క్రమంలో, ఉచిత ప్రయాణ పథకం నిబంధనల ప్రకారం మహిళా కండక్టర్ ఆమెను ఆధార్ కార్డు అడగగా, విధి నిర్వహణ పట్ల ఆమెకున్న అంకితభావాన్ని భువనేశ్వరి అభినందించారు.

# కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి

- మొదటి పేజి తరువాయి

763 టీఎంసీల నీటిని తమ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని జగన్ ప్రస్తావించారు. ట్రిబ్యునల్ ఈ డిమాండ్‌కు అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన తుది వాదనలను బలంగా వినిపించి, ఏపీకి జరగబోయే నష్టాన్ని నివారించాలని సూచించారు. ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడటంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని జగన్ ఆరోపించారు. "ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు బలహీనమైన వాదనలు వినిపిస్తోంది. రాయలసీమ ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉంది" అని లేఖలో పేర్కొన్నారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.16 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచేందుకు అవసరమైన భూసేకరణకు కర్ణాటక ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వ వైఖరి సరిగా లేకపోవడం వల్లే పొరుగు రాష్ట్రాలు ఏపీకి నష్టం కలిగించే చర్యలు తీసుకుంటున్నాయని విమర్శించారు.

1996లో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే పనులు మొదలయ్యాయని, అప్పుడు రైతులు, ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేసినా ఆయన పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆల్మట్టి ఎత్తు పెంపునకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అనుమతి ఇచ్చిందని, 2014లో కూడా టీడీపీ ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని ఆరోపించారు. "ఈ కీలక తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించి, కృష్ణా జలాలపై మన హక్కులను కాపాడాలి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర జలాల్లో ఒక్క టీఎంసీ తగ్గినా, అందుకు టీడీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని జగన్ తన లేఖలో స్పష్టం చేశారు.

# ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల... మార్చి 16 నుంచి ఎగ్జామ్స్

- మొదటి పేజి తరువాయి

నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ ప్రకటనతో విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై స్పష్టత వచ్చింది. హాల్ టికెట్లు, ఇతర వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ bse.ap.gov.in ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

పరీక్షల తేదీల పూర్తి వివరాలు

**మార్చి 18: సెకండ్ లాంగ్వేజ్**

మార్చి 20: ఇంగ్లీష్

మార్చి 23: గణితం

మార్చి 25: ఫిజిక్స్ (భౌతికశాస్త్రం)

మార్చి 28: బయాలజీ (జీవశాస్త్రం)

మార్చి 30: సోషల్ స్టడీస్ (సాంఘికశాస్త్రం)

మార్చి 31: ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ పేపర్-2)

ఏప్రిల్ 1: %బూూజ% సెకండ్ లాంగ్వేజ్ (పేపర్-2)

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- మొదటి పేజి తరువాయి

బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి నమస్కరించుకున్న అనంతరం రాష్ట్రపతి గర్భాలయంలోకి ప్రవేశించి శ్రీవారి మూలవిరాట్టును దర్శించుకున్నారు. ఆమె వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఛైర్మన్, ఈవో కలిసి శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, 2026 టీటీడీ క్యాలెండర్, డైరీలను అందజేశారు. గురువారమే తిరుపతికి చేరుకున్న రాష్ట్రపతి, మొదట తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం తిరుమలకు చేరుకున్న ఆమెకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, టీటీడీ అధికారులు స్వాగతం పలికారు.

తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్ 2025ను ఆమె ప్రారంభించనున్నారు. రేపు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాలలో ఆమె పాల్గొంటారు.

# కర్ణాటక సీఎం మార్పు అంశం... కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. ఐదేళ్ల పాటు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలోనే లేదని ఆయన అన్నారు. ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులకు అర్హులేనని, వారికి ఏ బాధ్యత అయినా అప్పగించవచ్చని శివకుమార్ అన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని, ఆయనకు తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. మేమంతా కలిసి పనిచేస్తామని అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. డీకే శివకుమార్ వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టడంతో తాజాగా మరోసారి కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. ఈ మేరకు అధిష్ఠానంపై ఒత్తిడి తేవడానికి ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేల బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

**సీఎం మార్పు ప్రచారాన్ని కొట్టిపారేసిన సుర్జేవాలా**

నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్?దీప్ సుర్జేవాలా తోసిపుచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ చేస్తున్న దుష్ప్రచారమని ఆయన ఆరోపించారు. సిద్ధరామయ్య, శివకుమార్‌లతో తాను చర్చలు జరిపానని కూడా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంటూ పార్టీకి చెందిన వారెవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

**స్పందించిన సిద్ధరామయ్య**

నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఖర్గే, గాంధీల నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. అధిష్ఠానం మాటకు తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉంటామని తెలిపారు. మరోవైపు, ఈరోజు ఉదయం సిద్ధరామయ్య పార్టీ అధినేత ఖర్గేకు ఫోన్ చేశారు. నిత్యం ముఖ్యమంత్రి మార్పు అంశంపై మాట్లాడుతుండటం రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆయన వివరించారు. ఈ అంశానికి తెరదించుతామని ఖర్గే ఆయనకు హామీ ఇచ్చారు.

# పాకిస్థాన్‌లోని కంపెనీలో బాయిలర్ పేలి 16 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే ఫ్యాక్టరీ యజమాని పరారీ కాగా, మేనేజర్‌ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేలుడు తీవ్రత అధికంగా ఉండటం వల్ల సమీపంలోని భవనాలు కూడా దెబ్బతిన్నాయని ఫైసలాబాద్ డిప్యూటీ కమిషనర్ రాజా జహంగీర్ అన్వర్ మీడియాకు వెల్లడించారు. సహాయక బృందాలు ఇప్పటివరకు శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశాయని, గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని ఆయన తెలిపారు. జిల్లా యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణనష్టం సంభవించినందుకు పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంపై ఫైసలాబాద్ కమిషనర్ నుంచి నివేదిక కోరినట్లు తెలిపారు.

# మామిడి రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేసింది

కూటమి ప్రభుత్వం, మోసం రెండూ కవల పిల్లల్లా మారిపోయాయని, అన్నం పెట్టే రైతులను చంద్రబాబు సర్కారు దారుణంగా మోసం చేస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శించారు. మామిడి రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, దీనివల్ల సుమారు 45 వేల మంది రైతులు రూ.180 కోట్లు నష్టపోయారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మామిడి రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మాజీ సీఎం జగన్ వారిని ఆదుకునేందుకు పర్యటనకు సిద్ధమయ్యారని రోజా గుర్తుచేశారు. దీంతో భయపడిన కూటమి ప్రభుత్వం, హడావుడిగా 4.50 లక్షల టన్నుల తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలకు తరలించిందని పేర్కొన్నారు. అప్పుడు కిలో మామిడికి ప్రభుత్వం రూ.4, ఫ్యాక్టరీలు రూ.8 కలిపి మొత్తం రూ.12 చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

నెలలు గడిచాక, రైతు సంఘాలు ఆందోళన చేయడంతో ప్రభుత్వం తన వాటా రూ.180 కోట్లు విడుదల చేసిందని, కానీ ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన రూ.360 కోట్లు మాత్రం ఇప్పటికీ చెల్లించలేదని రోజా విమర్శించారు. పైగా, ఫ్యాక్టరీ యాజమాన్యాలు హామీ ఇచ్చినట్లు కిలోకు రూ.8 బదులుగా, కేవలం రూ.3 నుంచి రూ.4 మాత్రమే చెల్లిస్తున్నాయని రైతులు తన వద్ద ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు.

ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, ఫ్యాక్టరీల నుంచి రైతులకు కిలోకు రూ.8 చొప్పున రావాల్సిన రూ.360 కోట్లను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతుల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని రోజా స్పష్టం చేశారు.

# నా ఆస్తులు జప్తు చేయడం ధర్మం కాదు కోర్టులో చెవిరెడ్డి ఆవేదన

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని ఇవ్వడంపై వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుంభకోణంతో తనకు ఎలాంటి ప్రమేయం లేదని, ఒక్క రూపాయి కూడా మద్యం వ్యాపారం ద్వారా సంపాదించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈరోజు విజయవాడ ఏసీబీ కోర్టులో ఈ మేరకు ఆయన తన వాదన వినిపించారు. "నాకు లిక్కర్ వ్యాపారంతో ఎటువంటి సంబంధం లేదు. నేను సంపాదించిందంతా రియల్ ఎస్టేట్ ద్వారానే. కష్టపడి సంపాదించిన నా ఆస్తులను లిక్కర్ ద్వారా సంపాదించినట్లు ఆరోపించడం బాధాకరం. వందల ఏళ్లుగా మా కుటుంబానికి సంక్రమించిన వారసత్వ ఆస్తులను అటాచ్‌మెంట్ చేయడం ధర్మం కాదు" అని చెవిరెడ్డి అన్నారు. ఈ కేసుల వల్ల తన కుటుంబం

మొత్తం చిన్నాభిన్నమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను మాట్లాడకపోతే నిజంగానే తప్పు చేశానని ప్రజలు అనుకుంటారని, అందుకే వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. "కూటమి ప్రభుత్వం సంతృప్తి చెందే వరకు నన్ను జైలులో ఉంచినా భయపడను. ఎన్ని రోజులైనా జైలులో ఉండటానికి సిద్ధంగా ఉన్నాను" అని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు.

# రానున్న మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

(PMAY 1.0) కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఇస్తున్న అదనపు సాయాన్ని ఇకపై ముస్లిం మైనార్టీలకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించారు. దీని ద్వారా 18 వేల మంది ముస్లిం మైనార్టీ లబ్ధిదారులకు అదనంగా రూ. 50 వేల చొప్పున సాయం అందుతుందని, దీనికి రూ. 90 కోట్లు అవసరమవుతాయని వివరించారు.

**పెండింగ్ బిల్లులపై కేంద్రంతో సంప్రదింపులు**

గత ప్రభుత్వ కక్షసాధింపు చర్యల వల్ల 2014-19 మధ్య కాలంలో నిర్మించిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీమ్‌కు సంబంధించిన రూ. 920 కోట్ల బిల్లులు నిలిచిపోయాయని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. "గత ప్రభుత్వం ఏ విధంగా ఈ బిల్లులను అడ్డుకుందో కేంద్రానికి వివరించి, వాటిని తిరిగి రాబట్టేందుకు సంప్రదింపులు జరపండి. గతంలో నరేగా పనులకు సంబంధించి ఆగిపోయిన బిల్లులను కూడా ఇదే తరహాలో తిరిగి వచ్చేలా చేశాం. అదే పద్ధతిలో ఈ హౌసింగ్ బిల్లులను కూడా సాధించాలి" అని అధికారులను ఆదేశించారు. 2014-19 మధ్య 8 లక్షల ఇళ్లు, 2019-24 మధ్య 5.80 లక్షల ఇళ్లు నిర్మించినట్లు అధికారులు ఈ సమావేశంలో వివరించారు. ఈ సమీక్షలో గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో పాటు టిడ్కో, హౌసింగ్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# వార్డు సమస్యలను గళం విప్పిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ



**విశాఖపట్నం, పెన్ పవర్, నవంబర్ 21** : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో శుక్రవారం నిర్వహించిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో 90వ వార్డు తరఫున ఎదురయ్యే ప్రధాన సమస్యలను స్పష్టంగా, ధృడంగా కౌన్సిల్ సభ ఎదుట ఉంచి ప్రజల ఆకాంక్షలకు అర్థం చెప్పిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ మరోసారి ప్రజాప్రతినిధి ధర్మం నిలబెట్టారు. ఈ సమావేశంలో ముఖ్యంగా మూడు ప్రధాన సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి. అందులో పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, మంచినీటి సరఫరా లోపాలు, రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలు లేవనెత్తారు. ఈ సమస్యలను సమగ్రంగా వివరించిన రమణ విన్నపానికి మేయర్, కమిషనర్ సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలు తీసుకునేలా హామీ ఇవ్వడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ముందుకు రావడం పట్ల రమణ సభ ఎదుట వేడుకగా ధన్యవాదాలు తెలిపారు. సభలో తమ మాటలో తీరుతో, ప్రాంతం పట్ల ఉన్న నిజమైన బాధ్యతతో మరోసారి ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారు. వార్డు అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కట్టుబడి ఉంటానని బొమ్మిడి తెలిపారు.

# స్వయం సహాయ సంఘాలకు బ్యాంక్ రుణాల ద్వారా చేయూత.

**జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 21:** ప్రతి ఒక్క మహిళ లక్షాధికారిని కావాలని లక్ష్యంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందజేస్తుంది. శుక్రవారం ఐ టి డి ఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, డుంబ్రిగుడ మండలం లోని 38 స్వయం సహాయ సంఘాల గ్రూపుల సభ్యులకు 2కోట్ల 10 లక్షల10 వేల రూపాయల చెక్కును అందజేశారు.స్వయం సంఘ సభ్యులందరూ ఈ రుణాలను ఉపయోగించుకొని తిరిగి వాయిదా పద్ధతుల ద్వారా బ్యాంకులకు చెల్లించలన్నారు. డుంబ్రిగుడ మండలానికి చెందిన మల్బరీ తోటలా పెంపకం దారులకు 6 మంది గ్రూప్ సభ్యులకు ఒక లక్ష రూపాయలు చొప్పున ఆరు లక్ష రూపాయల వడ్డీ లేని రుణం వడ్డీ లేని రుణం బ్యాంకు చెక్కును అందజేశారు.




ఈ కార్యక్రమంలో , ఆర్డీవో(ఇన్ ఛార్జ్) ఏం లోకేశ్వరరావు, డి ఆర్ డి.ఏ పి డి వి మురళి, ఎల్ డి ఎం ఏం. మాతు నాయుడు, జిల్లా పట్టు పరిశ్రమల అధికారి కె అప్పారావు, స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా నిలిచిన ప్రభుత్వం విప్.





**దాదాపు 35 ఎకరాల చెరుకు పంట అగ్నికి ఆహుతి.**

**కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే%ఎ% ప్రభుత్వ విప్, తోయక జగదీశ్వరి.**

**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 21 పెన్ పవర్.** అగ్నికి ఆహుతైన చెరుకు పంటలను పరిశీలించిన ప్రభుత్వ విప్.కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం,చినకుదమ గ్రామంలో ఇటీవల దాదాపు 35 ఎకరాల చెరుకు పంట అగ్నికి ఆహుతయ్యింది.ఈ విషయం తెలుసుకొన్న ప్రభుత్వ విప్ %ఎ% కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుక్రవారం నాడు అగ్నికి ఆహుతి అయిన చెరుకు పంట పొలాలిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నష్టపోయిన రైతులు ఎవరు దిగులు పడవద్దని నేను అండగా ఉంటానని బాధ్యత రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. తక్షణమే వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి బాధిత కుటుంబాలకు తప్పనిసరిగా న్యాయం జరగాలని అధికారులతో ఆమె రైతుల సమక్షంలో ఫోన్ చేసి మాట్లాడారు. వారితో పాటు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ,టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు మరియు కూటమి కార్యకర్తలు రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రీ-సర్వేలో లోపాలుంటే కఠిన చర్యలు





**విశాఖలో రఘురామ రాజు స్పష్టీకరణ**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 21:** రాష్ట్రవ్యాప్తంగా తరచూ తలెత్తుతున్న భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పారదర్శకతతో కూడిన, లోపర హితమైన సమగ్ర రీ సర్వేను చేపట్టాలని శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్, డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం విశాఖపట్నం కలెక్టరేట్ లో నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యు లు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజులతో కలిసి ఆయన విస్తృతం గా సమీక్షించారు.

రీ సర్వేలో పారదర్శకతే లక్ష్యం

గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ ప్రారంభించే ముందు దండోరా వేయించడం, గ్రామ సభలు నిర్వహిం చడం, రైతుల సమక్షంలోనే సర్వే చేయడం తప్పనిసరి చేయాలని ఛైర్మెన్ సూచించారు. మొబైల్ మెజిస్ట్రేట్ బృందాలు ప్రజలకు అందు బాటులో ఉండి అభ్యంతరాలు స్వీకరించాల న్నారు.వివాదాలు తలెత్తినపుడు ఇరువర్గాల సమక్షంలోనే పరిష్కరించాలని, ఒకవర్గం రాక పోతే వారికి మరో అవకాశమివ్వాలని, అప్పటికీ రాకపోతే నిబంధనల ప్రకారం తుది నిర్ణయం తీసుకోవడానికి అధికారులు వెనుకాడవద్దని ఆయన స్పష్టం చేశారు.

అభ్యంతరాల పరిష్కార గడువు పెంపు అవసరం

తహశీల్దార్ స్థాయిలో ప్రస్తుతం ఉన్న ఒక సంవత్సర గడువును రైతుల ప్రయోజనం దృష్ట్యా రెండేళ్లకు పెంచాల్సిన అవసరం ఉందని కమిటీ అభిప్రాయపడింది. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తామని రఘురామ కృష్ణరాజు తెలిపారు.

రీ సర్వే పురోగతిపై సాంకేతిక వివరాలు

సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల డైరెక్టర్ ఆర్. కూర్మనాథ్ కమిటీకి వివరణ ఇస్తూ ఇప్పటివ రకు 6,688 గ్రామాల్లో రీ సర్వే పూర్తి 7 లక్షల అభ్యంతరాలు, అందులో 3 లక్షలు సంక్లిష్ట మైనవి,2 లక్షల అభ్యంతరాలు ఇప్పటికే పరిష్కారం,మిగతా అభ్యంతరాలకు 2025 డిసెంబర్ 31లోపు పరిష్కారంకోర్టుల్లో ఉన్నవి 4,400 కేసులు అని వివరించారు. మూడో విడతలో 2025 జనవరి నుంచి 2,093 గ్రామా ల్లో రీ సర్వే ప్రారంభమైందన్నారు.

జామాబందీ విధాన పునరుద్ధ రణ కొణతాల రామకృష్ణ

రైతులతో నేరుగా సంభాషిస్తూ సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేందుకు జామా బందీ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని అనకా పల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రతిపాదిం చారు. భూ ఆక్రమణదారులపై కఠిన చట్ట సవర ణలు అవసరమన్నారు.

22 ఎ లో పొరపాటుగా చేరిన భూముల సవరణ విష్ణుకుమార్ రాజు

జిరాయితీ భూములను పొరపాటున 22-%ూ% జాబితాలో చేర్చిన కేసులను పరిశీలించి వెంటనే సరిచేయాలని ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కోరారు. గంభీరంలోని సర్వే నంబర్ 228-4 లో భూమి నమోదు పై వచ్చిన సమస్య ను ఉదాహరణగా చూపించారు.

స్టీల్ ప్లాంట్ పరిధిలో లబ్ధిదారు ల సమస్య పల్లా శ్రీనివాసరావు

స్టీల్ ప్లాంట్ పరిధిలో ఆర్.కార్డు కలిగి ఉన్న 472 మంది లబ్ధిదారులకు ఇప్పటివరకు ప్రయోజ నాలు అందకపోవడాన్ని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కమిటీ చైర్మన్ ఈ సమస్యను కేంద్ర స్థాయిలో తీసుకుని వెళ్లేందుకు డిసెంబర్ 2న ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపా రు.స్థానిక మత్స్యకారులు, లేఅవుట్లు, 22-%ూ% సవరణలు, అపెరెల్ పార్కు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, వీఎంఆర్డీఏ పరిధిలో భూములపై వచ్చిన సమస్యలను కూడా ఆయన కమిటీ దృష్టికి తీసుకెళ్లారు.

సమావేశంలో పాల్గొన్న అధికా రులు

శాసనసభ డిప్యూటీ సెక్రటరీ రాజ్‌కుమార్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జేసీ మయూ ర్ అశోక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల డైరెక్టర్ కూర్మనాథ్, విశాఖపట్నం భీమిలి ఆర్డీ వోలు సుధాసాగర్, సంగీత్ మాథుర్ తదితరు లు పాల్గొన్నారు.



# కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన కార్పొరేటర్ దాడి రమేష్



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 21** : జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో 89వ వార్డ్ సమస్యలను కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ దాడి వెంకట రమేష్ వివరించారు. ముఖ్యంగా కొత్తపాలెం మెయిన్ రోడ్ వద్ద జరుగుతున్న ఎస్‌డబ్ల్యూ (స్టామ్ వాటర్) డ్రెయినేజ్ పనుల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎస్‌డబ్ల్యూ డ్రైన్ పునర్నిర్మాణం, కొత్తపాలెం మెయిన్ రోడ్డులో జరుగుతున్న డ్రెయినేజ్ పనుల సమయంలో పాత ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్ కనెక్షన్లు తొలగించాలని, వాటి స్థానంలో కొత్త ఎస్‌డబ్ల్యూ డ్రైన్లు తక్షణం నిర్మించాలని కోరారు. ఈ పనులు ఆలస్యమవడం వలన వర్షాకాలంలో నీటిమునిగే సమస్యలు వస్తాయని తెలిపారు. వార్డులో ఇటీవల రెండు పార్కులు నిర్మాణం పూర్తి అయినప్పటికీ, విద్యుత్ సదుపాయం అందించడం, బ్యాలెన్స్ పనులు పూర్తి చేయడం ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తెలియజేశారు. పార్కులు ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాలంటే ఈ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ వినతులపై జీవీఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించి, ఎస్‌డబ్ల్యూ డ్రెయినేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని, పార్కులకు సంబంధించిన మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

## రోలుగుంట గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి వినతి.

- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ.
- జిల్లా అధ్యక్షులు పాంగి నాగేష్




**పాడేరు , పెన్ పవర్,నవంబర్ 21 :** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం దారకొండ పంచాయితి రోలుగుంట గ్రామంలో %యాౖాయ+% గ్రామంలో సుమారు 25 కుటుంబాలు 160 మంది జనభా కలిగి ఉన్నారు 5సం" పిల్లలు 20 మంది ఉన్నా గ్రామంలో మినీ అంగన్వాడి కేంద్రం, మరియు టీచర్ ను నియమించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షులు పాంగి నాగేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ : అంగన్వాడి కేంద్రం సుమారు కిలోమీటర్ దూరం ఉండటం వలన చిన్న గంగవరం వాగు దాటి వెళ్లవలసిన పరిస్థితి వస్తుంది, వర్షాకాలం అయితే నరకం చూస్తున్నాం పిల్లలకు ప్రీ స్కూల్ ఆట అందక దూరం కావడంతో పిల్లలు ఇల్లుల వద్దనే ఉంటున్నారని, తల్లితండ్రుల పనులకు వెళ్లిన సమయంలో తమ పిల్లలను పనులకు వెంట వేసుకొని వెళ్ళవలసి వస్తుంది. ఆ గ్రామంలో చదువుకున్న నిరుద్యోగులు చాలామంది ఉన్నారని రోలుగుంట గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేసి ఒక టీచర్ని నియమించి 20 మంది చిన్న పిల్లలకు అందుబాటులో దగ్గరగా అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేసి చిన్నపిల్లలకు పోష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి లికిత పూర్వకంగా లెటర్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కిలో బలరాం, డి జయరాం తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## జాతీయ స్థాయి విలువిద్య పోటీలకు 'శ్రీ మోదమాంబ హై స్కూల్' విద్యార్థి' ఎంపిక



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 21:**
అల్లూరి జిల్లా,పాడేరు స్థానిక 'శ్రీ మోదమాంబ పాఠశాల'లో 10వ, తరగతి చదువుతున్న విద్యార్థి 'చిట్టపులి మోహిత్ సాయి' ఇంటివల నూజివీడులో "ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ " ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ మరియు సీనియర్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనందుకు గాను మరియు ఇటు చదువుల్లో రానిస్తూ క్రీడాల్లో కూడా ఉన్నత ప్రతిభ కనబరుస్తున్నందుకు అదే విదంగా ప్రోత్సహిస్తున్న విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి.నాగమణి ఘట్టా , కోచ్ అడపా సుధాకర్ నాయుడు, సిబ్బంది మరియు సీనియర్ విలువిద్య క్రీడాకారులు విద్యార్థినీ అభినందించారు.

## సీలేరు పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులు డెప్యూటేషన్‌పై నియామకం





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారుల బదిలీతో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయడంపై జిల్లా వైద్య ఆరోగ్య అధికారి(డిఎంహెచ్ఓ) డాక్టర్ డి. కృష్ణ మూర్తి నాయక్ తక్షణ చర్యలు చేపట్టారు. తాజాగా బదిలీ అయిన డాక్టర్ కె. సౌమ్య, డాక్టర్ ఎస్కే ఖాదర్ మస్తాన్ వలి స్థానంలో డెప్యూటేషన్‌పై డాక్టర్ వి. అఖిల్, డాక్టర్ పి. నారాయణ రావులను సీలేరు పీహెచ్‌సీకి నియమిస్తూ డిఎంహెచ్ఓ ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా నియమితులైన వైద్యులు ప్రజలకు నిరంతర, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ మూర్తి నాయక్ తీసుకున్న త్వరిత నిర్ణయాలకు అన్ని రాజకీయపార్టీల స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, సీలేరు ప్రాంత ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# జిల్లా లో కనిపించని తపాలాసాక





- సమయానికి సమాచారం చేరవెయ్యడంలో పోస్ట్ మ్యాన్ ల నిర్లక్ష్య ధోరణి
- ఇకనైనా పద్ధతి మార్చుకోండి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరావు

**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్‌లోని మారుమూల గ్రామాల్లో సైతం విరివిగా ప్రజలకు వచ్చే సమాచారం చేరావేయాల్సి ఉండగా, సమయానికి ప్రజలకు పోస్టల్ సేవలు అందించడం లో నిర్లక్ష్య ధోరణితో గ్రామాలనుండి మండలకేంద్రానికి దగ్గరలో ఉండే ప్రజలకు కూడా ఇవ్వకుండా జాప్యం చేస్తూ న్నారు దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల పాడేరు పోస్టాఫీసు సిబ్బంది, ప్రజల ఇంటికి పోస్టు పంపకుండా వారిని ఫోన్ ద్వారా పోస్టాఫీసుకే రమ్మని పిలుస్తున్నారంటే పోస్టల్ శాఖ ఎంతలా పనిచేస్తుందో తెలుస్తుంది, దీంతో మారుమూల గ్రామాల నుంచి పాడేరు పోస్టాఫీసు రావడం తప్పడం లేదు, లెటర్ తీసుకోవడానికి వెళ్లే ఖర్చు వచ్చే ఖర్చు దానికి అయ్యే వ్యయం, సాధారణ పోస్టు కార్డు ధర కంటే ఎన్నో రెట్లు అధికమవుతోంది.
దూర ప్రాంతాల్లో నివసించే గిరిజన కుటుంబాల పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది. ఒకసారి పోస్టాఫీసుకు వెళ్లాలంటే రోజువారీ కూలి కోల్పోవాల్సి వస్తోంది. రవాణా సౌకర్యాలు లేకపోవడం, పర్వత ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు ప్రయాణాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయి. ప్రభుత్వ పథకాల నోటీసులు, బ్యాంక్ వివరాలు, పింఛన్ లేఖలు, ఆరోగ్య మరియు విద్య సంబంధిత పత్రాలు సమయానికి అందకపోవడం వల్ల ప్రజలు నష్టపోతున్నారు.
గ్రామస్థాయిలో పోస్టుమ్యాన్ ద్వారా సేవలు , పాడేరు డివిజన్‌లో ఇది అమలు కావడం లేదని . గిరిజన ప్రాంతాల్లో పోస్టల్ డెలివరీ వ్యవస్థను బలోపేతం చేయడం చాలా అవసరంఉందని, ప్రభుత్వ తపాలా సేవలు ప్రజలకు చేరవేయడంలో మరింత అంతరాయం కలుగుతుంది.
ఇప్పటికైనా నిర్లక్ష్యం ధోరణి వీడి, ఈ సమస్యపై డివిజన్ పోస్టల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని పోస్టల్ సేవలను ప్రతి గ్రామనికి వెళ్లే ప్రయత్నం చేయాలన్నారు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు.

## వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి



- సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి
- జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్
- పిజిఆర్ఎస్ కు 151 అర్జీలు

**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 21 :**సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 151 వినతులు వచ్చాయి.
ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇచ్చేందుకు
ఐ టీ డి ఏ కార్యాలయం సమావేశ మందిరం వద్దకు వచ్చిన అర్జీదారులు నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, ఆర్డిఓ లోకేశ్వరరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నా రు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు
అర్జీదారులు మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికి పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కి కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజూ. స్త్రశీజ. ఱఅ% ( మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ ) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని**

వై రామవరం మండలం బొడ్డ గంటి పంచాయతీ బచ్చులూరు గ్రామానికి చెందిన వి. ప్రసాద్ ఎంపీటీసీ, వి. సంధ్యారాణి సర్పంచ్ , ఎం. తెల్లనయ్య రెడ్డి, హెల్త్ సబ్ సెంటర్, పాఠశాల భవనము, అంగన్వాడి భవనము మరియు వాటర్ ట్యాంక్ నిర్మించమని అర్జీ సమర్పించారు
అడ్డతీగల మండలం తుంగమడుగుల పంచాయతీ, దుప్పుల పాలెం గ్రామానికి చెందిన టి. బాబురావు, పీసా ఉపాధ్యక్షులు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టైఫాయిడ్ జ్వరానికి సంబంధించి మందులు, ఇంజక్షన్లు సరఫరా చేయమని విన్నవించారు
ముంచింగిపుట్టు మండలం బంగారు మెట్ట పంచాయతీ, పెద్ద వుట్టు గ్రామానికి చెందిన వి. రత్న సర్పంచ్ రోడ్డు మరియు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టమని కోరారు
పెదబయలు మండలం వనబంగి పంచాయితీ డుంభగుడు గ్రామానికి చెందిన ఎం మాధురి ఇల్లు నిర్మాణం గురించి అర్జీ సమర్పించారు
పాడేరు, హుకుంపేట, పెదబయలు మండలాల్లో ఆదివాసీ మహాసభ సర్వే చేయగా 225 వితంతువులకు వృద్ధాప్యం వాళ్లకు మరియు వికలాంగులకు 90 గ్రామాలకు సర్వే చేయగా ఐదు సంవత్సరాలు పూర్తయిన సైట్ ఓపెన్ కాలేనందున పెన్షన్ మంజూరు కాలేదు. పెన్షన్ మంజూరు చేయమని విన్నవించారు
హుకుంపేట మండలం తీగవలస పంచాయతీ కామయ్యపేట గ్రామానికి చెందిన వి. చిరంజీవి పీసా ఉపాధ్యక్షులు, కె.పెంబ్బన్న, పీసా కమిటీ కార్యదర్శి, కె. చిట్టిబాబు గ్రామస్తుడు గ్రామంలో సామాజిక భవనం మంజూరు గురించి, జియో సెల్ టవర్ ఏర్పాటు గురించి అర్జీ సమర్పించుకున్నారు
ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి వి. మురళి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బిఎస్ నంద్, జిల్లా ఖజానా లెక్కల శాఖ అధికారి ఆర్ ప్రసాద్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్మోహనరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్ వి. రమణ రావు, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారి దేవేంద్రుడు, మరియు ఇతర జిల్లా అధికారులు, పలు మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్పాట్ అడ్మిషన్స్ కు రేపే లాస్ట్ గడువు -ప్రిన్సిపల్ వనము చిట్టిబాబు.

**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 21:**ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు: స్పాట్ అడ్మిషన్స్ కు రేపే లాస్ట్ గడు వు : మొదటి సంవత్సరం అడ్మిషన్లకు గాను స్పాట్ అడ్మిషన్స్ కు రేపు లాస్ట్ తేదీ అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టి అబ్బాయి గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ క్రింది గ్రూపులలో ఖాళీ వివరాలు : కెమిస్ట్రీ:5 ఫిజిక్స్3 కంప్యూటర్ సైన్స్2 ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు రేపు కళాశాల ఆఫీసును సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది.

## అద్దర వీధి గ్రామంలో50 మీటర్ల సీసీ రోడ్ నిర్మాణం!



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీ అద్దర వీధి గ్రామంలో మండల పరిషత్ నిధుల ద్వారా సీసీ రోడ్ పనులు చేపట్టారు. గ్రామంలో 50 మీటర్ల పొడవున సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.2 లక్షల వ్యయం చేయగా, స్థానిక ప్రజలకు రాకపోకలు సులభమయ్యేలా ఈ సదుపాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, కో-ఆప్షన్ సభ్యుడు షేక్ దావీదు, గాలికొండ ఎంపిటిసి బుజ్జిబాబు, గుమ్మరేవుల సర్పంచ్ కమల, వైఎస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు వి. అరుణ్‌కుమార్, సీనియర్ నాయకులు కృప పాల్గొన్నారు. అద్దర వీధి గ్రామస్థులు సీసీ రోడ్ నిర్మాణం పూర్తి కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజల సౌకర్యాల కోసం నిధులు కేటాయించిన మండల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎన్నికల అభ్యర్థుల ఎంపిక!



**గూడెం కొత్తవీధి/చింతపల్లి,పెన్ పవర్, నవంబర్ 21**:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చింతపల్లి మండలం మరియు జీకే వీధి మండలాల సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేసింది. మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వంతల సుబ్బారావు, మాజీ ఎంపీపీ వంతల బాబూరావు ఆదేశాల మేరకు, సీనియర్ నాయకుడు పాంగి శ్రీనుబాబు అధ్యక్షతన శుక్రవారం చింతపల్లిలో కాంగ్రెస్ కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున సర్పంచ్ అభ్యర్థులను కనుగొనే పరిస్థితి ఉండేదని, కానీ ఈసారి ఒక్క పంచాయతీ నుంచే ఇద్దరు-ముగ్గురు అభ్యర్థులు సిద్ధంగా ఉండటం పార్టీ బలోపేతానికి నిదర్శనమని తెలిపారు. ఆశావహులను సమన్వయం చేసుకొని కలసికట్టుగా పనిచేయాలని సలహా ఇచ్చారు. మాజీ ఎంపీపీ వంతల బాబూరావు మాట్లాడుతూ, ఎంపికైన సర్పంచ్ అభ్యర్థులను ఘన విజయం సాధింపజేసి, డిల్లీ స్థాయిలో రాహుల్ గాంధీకి గిఫ్ట్ ఇవ్వాలన్నది ప్రతి కార్యకర్త లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జీకే వీధి మండల అధ్యక్షులు కిల్లో చిరంజీవి, మర్రి గురుమూర్తి, మొట్టడం బాలరాజు, గెమ్మెలి బొజ్జన, మర్రి రాంబాబు, కొర్ర జగన్, విద్య కమిటీ చైర్మన్ ఆనంద్ పౌల్, పాంగి రామకృష్ణ, పాంగి అప్పారావు, వంతల సత్యనారాయణ, గుంట రాజు, పాంగి పాల్సు, వంతల శ్రీనివాస్, పాంగి చిన్నారావు, గెమ్మెలి కృష్ణ, మువ్వల జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

# బూత్,వార్డు కమిటీల్లో నూతన క్రమం "కష్టపడేవారినే ముందుకు" అన్న వాసుపల్లి





**విశాఖ దక్షిణం,పెన్ పవర్, నవంబర్ 21 :**విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో బూత్, వార్డు, అనుబంధ కమిటీల నియామక ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రస్తుతం 14 వార్డుల్లో పార్టీ బలోపేతం కోసం విస్తృతంగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు.ఇప్పటికే పలు వార్డుల్లో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులతో సమావేశాలు నిర్వహించిన వాసుపల్లి, పనిచేసే వారికే కమిటీ హోదాలు ఇవ్వాలి అని స్పష్టం చేశారు. అదే దిశగా 31వ వార్డు అధ్యక్షుడు బాపుఆనంద్, 42వ వార్డు అధ్యక్షుడు బిశెట్టి ప్రసాద్ లతో ఆయా వార్డు కార్యాలయాల్లో శుక్రవారం ప్రత్యేక సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా బూత్ వార్డు కమిటీ డ్రాఫ్ట్ ప్రతులను బిశెట్టి ప్రసాద్ వాసుపల్లికి అంద జేశారు.కార్యక్రమంలో మాట్లాడుతూ వాసుపల్లి గణేష్ కుమార్ పార్టీ బలోపేతం కోసం కష్టపడే వారినే కమిటీలలోకి తీసుకుంటాం. సంస్థాగతం గా బలపడితేనే రానున్న స్థానిక సంస్థల ఎన్నిక ల్లో విజయం సాధించగలం. కూటమి ప్రభుత్వం పై ప్రజల్లో భారీ నిరసన ఉంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యా రు. గత ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల్ని అడ్డుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీలేదు అని తీవ్రంగా విమర్శించారు.

ఈ సమావేశాల్లో జిల్లా సెక్రటరీ దొడ్డి రామా నంద్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భారత్, సీనియర్ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత ముంచంగిపుట్టులో మంచి నీటి, సిసి రోడ్డు సౌకర్యం కల్పించాలి

- పాడేరు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం సమర్పణ.
- పాత ముంచంగిపుట్టు గ్రామస్తులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 20.** మండలంలో గల కించాయిపుట్టు పంచాయితీ, పాత ముంచంగిపుట్టు గ్రామంలో మంచినీటి సౌకర్యంతో పాటు సుమారు 350 మీటర్ల సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని పాడేరు ఐటీడీఏలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామస్తులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు మండలం ఏర్పడి కొన్ని దశబ్దాల కాలం గడుస్తున్నప్పటికీ మండల కేంద్రంలో గల పాత ముంచంగిపుట్టులో 34 కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో మంచినీటి, సిసి రోడ్డు సౌకర్యం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముంచంగి జగన్నాథం, కొర్ర విష్ణుమూర్తి, కిల్లో గుప్తా, దూరు రాంబాబు, ముంచంగి వంశీకృష్ణ, ముంచంగి పవన్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ





**గాజువాక :పెన్ పవర్ ,నవంబర్ 21** జీవీఎంసీ 87 వార్డు పి ఎస్ నెంబర్:69పరిధిలో గల లక్ష్మీ పురం ,కాపువీధి వీధి లో 87వ వార్డు అధ్యక్షుడు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. గాజువాక వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తిప్పలు దేవన్ రెడ్డి ఆదేశాల మేరకు 87వ వార్డులో లక్ష్మీపురం , కాపువీధి లో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు . వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమానికి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వైసిపి 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టారని , వై సి పి ప్రభుత్వ%శీ% అధికారంలో ఉండగా ఐదు సంవత్సరాల్లో 7 కాలేజీలు పూర్తయ్యాయి అని , మిగతా కూడా చివర విడతలో ఉన్నాయని వాటిని కూటమి ప్రభుత్వం 17 కాలేజీలను ప్రైవేటు ప్రైవేటీపరం వాటి వల్ల పేద విద్యార్థులు చాలా ఇబ్బందులు పడతారని దానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి గవర్నర్ కి సమర్పించాలని 87వ వార్డు లో కోటి సంతకాలు కార్యక్రమాన్ని నిర్వహించార ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు 87వార్డు వైఎస్ఆర్సిపిఅధ్యక్షులు బొడ్డ గోవింద్ , గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ,
గాలి. ఆనంద్,జిల్లా సెక్రటరీ.
కరణం. లక్ష్మి,బొడ్డ. వెంకటసురి,
జిల్లా సెక్రటరీ. కాండ్రేగుల. కనకలక్ష్మి,కర్రీ. వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే మా ధ్యేయం

- వాసుపల్లి గణేష్ కుమార్
- ఆసీలమెట్టలో వైసీపీ ఆధ్వర్యంలో మత్స్యకారుల దినోత్సవం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 21** :విశాఖపట్నం, శుక్రవారం: మత్స్యకారుల అభి వృద్ధి, సంక్షేమం పట్ల వైసీపీ ఎల్లప్పుడూ కట్టు బడి ఉందని విశాఖ దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఆసీలమెట్ట కార్యాలయంలో జరిగిన మత్స్యకా రుల దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లా గనగల్లా రామరా జు, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఆనంద్, రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ లండ రమణ ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. కార్యక్రమానికి హాజరైన మత్స్యకారులు వాసుపల్లికి చేపలను కృతజ్ఞతా బహుమతిగా అందజేశారు. అలాగే 31వ డివిజన్ అధ్యక్షుడు బాపు ఆనంద్, జిల్లా అధ్యక్షుడు దొడ్డి రామానంద్ ఆధ్వర్యంలో రూ పొందించిన పోస్టర్‌ను వాసుపల్లి గణేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వారి సంక్షేమాన్ని పూర్తిగా పక్కనపెట్టిందని విమర్శించారు. తీరప్రాంతాల్లో కెమికల్ ఫ్యాక్టరీల కారణంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న నష్టాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు అందించే డీజిల్ సబ్సిడీని లీటరుకు రూ.9 నుండి రూ.20కి పెంచాలని కోరారు. సముద్ర వేటకు వెళ్లే మత్స్యకారుల భద్రత కోసం మినీ జెట్టీలు నిర్మించడం అత్యవ సరమని అన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం వేగంగా నిర్ణయా లు తీసుకున్నారని, వారి ఏ చిన్న సమస్యకైనా ప్రభుత్వం వెంటనే స్పందించేదని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అయితే అసలు ఉన్నదా లేదా అన్నట్లుగా పనిచేస్తోంది అని తీవ్రంగా వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ప్రగతి, తీర ప్రాంత ప్రజల అభివృద్ధి వైసీపీ పాలనలోనే సాధ్యమని వాసుపల్లి గణేష్ పేర్కొ న్నారు.


ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకు లు, వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళా నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 21**:జీకే వీధి మండలం దారకొండలో శు క్రవారం మధ్యాహ్నం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ దారాలమ్మ తల్లి పాదాల చెంత కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వనభోజనాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో దారకొండ, గుమ్మిరేవుల, దుప్పులవాడ పంచాయతీల నుండి సుమారు 100 మంది స్వయంసేవకులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మూడు పంచాయతీల ప్రజలు ఈ వనభోజన కార్యక్రమంలో సానుకూలంగా పాల్గొని భాగస్వాములయ్యారు.

# జీకే వీధి సీఐ బి. సుధాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నేతలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 21:** గూడెం కొత్తవీధి మండల నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బొడ్డేపల్లి సుధాకర్‌ను వైఎస్సార్‌సీపీ పార్టీ జిల్లా కోశాధికారి, దామనపల్లి పంచాయతీ సర్పంచ్ కుందేరి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేతలు అంజి, దామనపల్లి పంచాయతీ పిప్పలదొడ్డి పీసా కార్యదర్శి సీదేరి కర్రయ్య కూడా పాల్గొన్నారు.ఈ భేటీలో సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ, జీకే వీధి మండల ప్రజలకు భద్రత, చట్టుసమాధానాలపై అవగాహన కల్పించడంలో పోలీసులు మరింత సహకరించాలని కోరారు. మండల అభివృద్ధి కోసం పోలీస్ శాఖతో సమన్వయం కొనసాగించాలని అభిప్రాయపడ్డారు.సీఐ సుధాకర్ ఈ సందర్భంగా వచ్చిన నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజలకు అవసరమైన పోలీస్ సేవలు అందించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం.

# కణితి ఆలయంను సందర్శించిన శ్రీకూర్మం ఆలయం మాజీ డైరెక్టర్ కమలా





**కుర్మన్న పాలెం : పెన్ పవర్ ,నవంబర్ 21** శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మం ఆలయం మాజీ డైరెక్టర్ పూడి కమలా జనార్ధన్ రావు దంపతులు కణితి శివాలయం లో ప్రత్యేక పూజలు చేశారు . అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామనీ అన్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆమెను సత్కరించారు ఈ కార్యక్రమంలో వైసిపి 87వ వార్డు అధ్యక్షుడు బొడ్డ గోవింద్,ఆలయ కమిటీ ప్రగడ శ్రీనివాసరావు , బొడ్డ సన్యాసిరావు , ప్రగడ శంకర్రావు , బొడ్డ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

# అసరాడ గ్రామంలో ఎఫ్‌పీసీ వైద్య శిబిరం






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 21:**జీకే వీధి పీహెచ్‌సీ పరిధిలోని రింతాడ-1 సచివాలయం మరియు అసరాడ గ్రామంలో ఎఫ్‌పీసీ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఒక నెలపాటు సరిపడే మందులు అందజేశారు.గర్భిణీలకు బీపీ, హెచ్‌బీ పరీక్షలు చేసి, అవసరమైన మందులు ఇచ్చారు. ప్రతి గర్భిణి తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని, ప్రసవ తేదీకి వారం ముందు బర్త్‌హోమ్‌లో చేరాలని వైద్య సిబ్బంది సూచించారు. ప్రతి నెల 9, 10 తేదీల్లో జరుగు పీఎంఎస్ఎంఎ కార్యక్రమానికి హాజరై డాక్టర్ వద్ద రెండు సార్లు పరీక్షలు చేయించుకోవాలని, అదనంగా టిపిఎ స్క్రీనింగ్, అల్ట్రాస్కానింగ్ తదితర పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాల్సిందిగా సూచించారు.ఎల్ సీడీసీ సర్వేలో భాగంగా ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరాన్ని వైద్యులు వివరించారు. ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి గ్రామస్తులు పూర్తిగా సహకరించాలని కోరారు. మలేరియా పరీక్షలు నిర్వహించగా ఎవరికీ పాజిటివ్ రాలేదని తెలిపారు. సాధారణ జ్వరాల కోసం మందులు ఇచ్చి వాటిని విధిగా వాడాలని సూచించారు. శీతాకాలంలో చిన్నపిల్లల్లో శ్వాసకోశ వ్యాధులు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కాచిన నీరు తాగడం, దోమతెరలు వాడడం, పరిసరాలు శుభ్రంగా ఉంచడం, చలి నుండి రక్షణ కోసం వేడి దుస్తులు ధరించాల్సిందిగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నిర్మల, హెల్త్ అసిస్టెంట్ ఎం. సత్యనారాయణ,ఏఎన్ఎం యోగిత, 104 అంబులెన్స్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తార్లువాడ గూగుల్ డేటా సెంటర్ భూసేకరణ





### రేపటి నుంచి పరిహారం జమ  దళారుల దందాపై ప్రభుత్వం కఠిన చర్యలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 20 :**తార్లువాడలో గూగుల్ డేటా సెంటర్ కోసం సేకరించిన భూముల విషయంలో రైతులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న దళారులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించబోతోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గురువారం సర్క్యూట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్‌తో కలిసి భూములు ఇచ్చిన రైతులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.రైతుల డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని ఎకరాకు నిర్ణయించిన భూవిలువను రూ.17 లక్షల నుంచి రూ.20 లక్షలకు ప్రభుత్వం పెంచిందని ఎమ్మెల్యే తెలిపా రు. అంతేకాక, భూములు ఇచ్చిన వారికి ఎకరా నికి 20 సెంట్ల చొప్పున తర్లువాడ పరిసరాల్లో ప్రత్యామ్నాయ భూమిని కేటాయించేలా జీఓ జారీ చేశారని పేర్కొన్నారు. రికార్డుల్లో లేని ఆక్రమణదారులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని కూడా రూ.8.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు.శనివారం ఉదయం నుంచే పరిహారం నేరుగా రైతుల బ్యాంక్ ఖాతా ల్లో జమ అవుతుంది అని గంటా ప్రకటించారు.

దళారుల ప్రలోభాలకు బలవడం వద్దని హెచ్చరిక

సమావేశంలో రైతులు మాట్లాడుతూ, కొంతమం ది దళారులు తమ వద్దకు వచ్చి ఎకరాలకు అదనపు డబ్బు, అభివృద్ధి చేసిన భూములు ఇస్తామని ప్రలోభపెడుతున్నారని, రోజూ సమావేశాలు పెట్టి ఒత్తిడి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఒక రోజు లోపే 50% నగదు జమ చేస్తామని చెప్పి తప్పుడు హామీలతో రైతులను వెంట తిప్పుకుంటున్నారని తెలిపారు. ముందు గా తమకు తెలియకుండా తమ పేర్లతో కోర్టులో కేసులు వేశారని కూడా రైతులు బాధ వ్యక్తం చేశారు.ఆర్డీఓ సంగీత్ మాధుర్ మాట్లాడుతూ, దళారుల వ్యవహారాలపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. దీనిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆనందపురం సీఐ వాసు నాయుడికి ఎమ్మెల్యే ఆదేశించారు.

రైతుల మరో కోరికలపై స్పందన

పరిహారంతో పాటు ఇళ్ల నిర్మాణం కోసం కేటా యించే 3 సెంట్ల ప్రభుత్వ భూమిని 5 సెంట్లకు పెంచాలని రైతులు విజ్ఞప్తి చేశారు. గతంలో స్కిల్ డెవలప్మెంట్ భవనం, పాఠశాల కోసం భూములు ఇచ్చిన వారికి కూడా న్యాయం చేయాలని కోరారు.ఈ సూచనలను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకె ళ్తానని ఎమ్మెల్యే గంటా హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో ఆర్డీఓ సంగీత్ మాధుర్, ఎమ్మార్వో శ్రీనిబాబు, సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, మాజీ సర్పంచ్‌లు మజ్జి వెంకట్రావు, బాలి అయ్యప్ప, తాట్రాజు అప్పారావు, బంకు రాజు, మజ్జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ క్రీడాకారుల దుమారం

- జాతీయ పారా స్విమ్మింగ్‌లో మెరిసిన మెరుపులు
- విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 21 :**హైదరాబాద్ గచ్చిబౌలి లోని జీఎంసీ బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నవంబర్ 15 నుంచి 18 వర కు జరిగిన 25వ జాతీయ పారా స్విమ్మింగ్ చాంపియన్షిప్‌లో విశాఖపట్నం జిల్లా క్రీడాకారు లు ప్రకాశవంతమైన ప్రతిభను కనబరిచి పతకా ల వర్షం కురిపించారు. విజేతలను ఈ రోజు తన ఛాంబర్‌లో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.జాతీయ వేదికపై మెరిపించిన విశాఖ క్రీడాకారుల పతకాల వివరా లు ఇలా ఉన్నాయి:వలసనైని రవి 100 మీ. ఫ్రీ స్టైల్‌లో బంగారు, 50 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో రజతం

కౌశర్ సాహిల్ షేక్  50 మీ. బ్యాక్ స్ట్రోక్, 50 మీ. ఫ్రీ స్టైల్‌లో స్వర్ణం, 100 మీ. ఫ్రీ స్టైల్‌లో రజతంఅడారి ప్రణీత్ 50 మీ.100 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో స్వర్ణం, 100 మీ. ఫ్రీ స్టైల్‌లో కాం స్యం నిధి బైపోతు  100 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో స్వర్ణం, 50 మీ. ఫ్రీ స్టైల్‌లో రజతం సాలపు పూర్ణచంద్ర రావు 100 మీ., 50 మీ. ఫ్రీ స్టైల్ లో రెండేసి కాంస్యాలు ఎం. సాయి నిఖిల్ గౌతమ్ 100 మీ. బ్రెస్ట్ స్ట్రోక్‌లో కాంస్యం

కావ్య  50 మీ. ఫ్రీ స్టైల్‌లో బంగారు పతకం

క్రీడాకారుల ఈ విజయాలు జిల్లాకే గర్వకార ణమని కలెక్టర్ అభినందించారు. మీ అందరి కృషి, పట్టుదల ప్రేరణదాయకం. రాబోయే రోజుల్లో జాతీయ అంతర్జాతీయ వేదికలపై విజయం సాధించి విశాఖపట్నం పేరును దేశవ్యాప్తంగా నిలుపుకోవాలి" అని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కవిత, జిల్లా పారా స్పోర్ట్స్ గౌరవ అధ్యక్షులు శీతల్ మదన్, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ సెక్రటరీ వి. రామస్వా మి, సభ్యురాలు లక్ష్మీ, క్రీడాకారుల తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విస్కృతం గా జరుగుతున్న 65వ వార్డ్ లో కోటి సంతకాల సేకరణ



**గాజువాక :పెన్ పవర్ ,నవంబర్ 21** మహా విశాఖ నగర పాలక సంస్థ 65వ వార్డ్ వైసీపీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ బీసీ రోడ్డు యూ జి చర్చి ఏరియా లో నిర్వహించారు . మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చేపట్టిన ఈ కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రజలందరూ కూడా ముక్తకంఠంతో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరగకూడదని స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఏగ్నేశ్వర రావు,అనిల్, జానా సతీష్ తారక్,కనక రత్నం, జ్యోతి, హేమ, రాజేష్, లక్ష్మి, జోష్నా నవీన్ రమణ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏనుగురాయి పంచాయతీలో నీటి సమస్యల పరిష్కారానికి కృషి

- దిగువ బొండపుట్టు, కిమ్మలమామిడి, మజ్జీగూడ గ్రామాలలో నీటి సౌకర్యం ఏర్పాటు.
- ఏనుగురాయి పంచాయతీ సర్పంచ్ నరసింగరావు, ఎంపిటిసి సుబ్బలక్ష్మి.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 20.**మండలంలో గల ఏనుగురాయి పంచాయతీ, దిగువబొండపుట్టు గ్రామంలో మంచి నీటి సమస్య ఉన్నందున ఆర్డబ్ల్యూఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గణపతితో కలిసి నీటి వనరులను పరిశీలించడం జరిగిందని పంచాయతీ సర్పంచ్ ఎస్ నరసింగరావు, ఎంపిటిసి ఎమ్ సుబ్బలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుండి జల్ జీవన్ మిషన్ ద్వారా 10 లక్షల రూపాయలతో సెంక్షన్ లో ఉన్నప్పటికీ టెండర్ రావటం ఆలస్యం కావడంతో పంచాయితీ నిధులతో తాత్కాలికంగా పంపుసెట్ మోటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పంచాయతీలో గల కిమ్మలమామిడిలో పంప్ మోటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వనుగుపుట్టులో రింగ్ బావిలో నూతనంగా రింగ్ దించి పైన గచ్చు ఏర్పాటు చేయటానికి తీర్మానించడం జరిగిందని, మజ్జిగూడలో కూడ పంప్ మోటారు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు  కోడ క్రిష్ణారావు, తెలుగు యువత ఉపాధ్యక్షులు మజ్జి చిన్నిబాబు, వార్డు మెంబర్ బలరాం, సిపిఎం నాయకుడు పెటియ రామదాసు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పోలి స్వర్గం పూజ లు

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు వేకువజాము నుండి శివాలయాలకు తరలి వెళ్ళిన భక్తులు







**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 21:**కార్తీకమాసం వచ్చిందంటే నోములు వ్రతాలు తెల్లవారుజామున దీపాలు ఇలా నెల అంతా ఆధ్యాత్మిక భావన కలుగుతుంది. కార్తీక మాసంలో సోమవారాలు కార్తీక పౌర్ణమితో పాటు నెల చివర్లో వచ్చే పోలీ స్వర్గం వెనక పెద్ద  కథ ఉంది. కార్తీకమాసంలో తప్పకుండా వినవలసిన కథ ఈ కథ చదివినా,విన్నా కోటి జన్మల పుణ్యఫలం దక్కుతుందని భక్తుల విశ్వాసం.కొన్ని సందర్భాలలో నెల మొత్తం పూజ చేయని వారు కూడా ఈ ఒక్క దీపం పెట్టి పుణ్యఫలాన్ని పొందుతూ ఉంటారు. అంతటి విశిష్టత కలిగిన కార్తీక హెూలీ పాడ్యమి రోజున తెల్లవారు జామునుండి భక్తులు మహిళలు భవాని, అయ్యప్ప మాల ధరించిన భక్తులు శివాలయాలను దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరిలోవ శ్రీ శ్రీ శ్రీ శివపంచాయాతన సహిత జ్యోతిర్లింగ ఆలయం మరియు హరిలోవ సెక్టార్ 2 లో గల శ్రీ శ్రీ బాల త్రిపుర సుందరి సహిత మల్లేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికంగా ఉన్న ముడసర్లోవ రిజర్వాయర్ చుట్టూ రక్షణ ప్రహరీ గోడ నిర్మించడం వలన భక్తులు వెళ్లేందుకు దారి లేక పలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొందరు సింహాచలం పుష్కరిణి పుష్కరిని రేవులో ఒత్తులను వదిలిపెట్టారు. ఆలయాలలో దీపపు ఒత్తులను వదిలి పెట్టేందుకు ఆలయ కమిటీలు తగిన ఏర్పాట్లు చేశారు.

# భూమి సమస్యల పరిష్కారానికి శాఖల సమన్వయం అత్యవసరం

- టీడీపీ రాష్ట్రాధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- విశాఖ కలెక్టరేట్‌లో పిటిషన్స్ కమిటీ సమావేశం




**విశాఖ దక్షిణం ,పెన్ పవర్, నవంబర్ 21 :**భూమి సంబంధిత సమస్యలపై ప్రజలు నెలలు గా ఎదుర్కొంటున్న ఇబ్బందులను అత్యవస రంగా, స్పందనాత్మకంగా పరిష్కరించాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు అధ్యక్ష తన విశాఖపట్నం కలెక్టరేట్‌లో జరిగిన సమగ్ర భూసర్వే పిటిషన్స్ కమిటీ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధికారులను కోరారు. శాఖలు విడివిడిగా కాకుండా పరస్పర సమన్వయంతో పని చేస్తేనే ప్రజల్లో విశ్వాసం పునరుద్ధరించవ చ్చని ఆయన స్పష్టం చేశారు.గత 18 నెలల్లో పీజీఆర్ఎస్‌కు వచ్చిన 12 లక్షల ఫిర్యాదుల్లో దాదాపు 7 లక్షలు రెవెన్యూ, భూసంబంధిత సమస్యలవేనని పేర్కొన్న ఆయన, ఇది భూ పరిపాలన వ్యవస్థలో ఉన్న లోపాలకు సాక్ష్యమ ని అన్నారు. తప్పు సర్వే నంబర్లు, రికార్డుల్లో పేర్లు తప్పుగా నమోదు కావడం లేదా పూర్తిగా లేకపోవడం, 22(ఏ) నుండి ల్యాండ్లు క్లియర్ అయిన తర్వాత కూడా రిజిస్ట్రేషన్ రికార్డులు అప్డేట్ కాకపోవడం, వెబ్‌ల్యాండ్‌లో సాంకేతిక లోపాలు, రీ-సర్వేలో సర్వే నంబర్లు మారిపో వడం, పాసుబుక్లు జారీకి నెలలు పట్టడం వంటి సమస్యలు ప్రజల్లో విస్తృత అసంతృప్తి కలిగి స్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. రిజిస్ట్రే షన్, రెవెన్యూ, సర్వే శాఖల మధ్య ఆటోమేటిక్ డేటా సింక్రనైజేషన్ వ్యవస్థను తక్షణం అమలు చేయాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు. గ్రామస్థాయిలో వేగవంతమైన ఫీల్డ్ వెరిఫికేషన్, పాత రికార్డుల సమీక్ష, పత్తాదారు పాసుపుస్త కాల త్వరిత జారీ వంటి చర్యలను అత్యున్నత ప్రాధాన్యంగా చూడాలని అధికారులను కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ (వీఎస్పీ) అంశంపై మాట్లాడు తూ, ఇటీవలి పురోగతికి పూర్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న "దూరదృష్టి నిర్ణయాలు"నే కారణమని పేర్కొన్నారు. విద్యుత్ బకాయిలలోని రూ 2,400 కోట్లు షేర్ కాపిటల్‌గా మార్పు, కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సమావేశంలో ఆమోదం పొందిన రూ 14,000 కోట్ల ప్యాకేజ్, ఆర్ఐఎన్ఎల్ ఖాతాల్లో జమ చేసిన ?9,500 కోట్లు, మూడో బ్లాస్ట్ ఫర్నేస్ పునరుద్ధరణ వంటి కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు.క్యాప్టివ్ మైన్స్ లేకుం డా ప్లాంట్ నడవలేదన్న ప్రచారం రాజకీయ ప్రయోజనాల కోసం వ్యాప్తి చేస్తున్న అసత్యం తప్ప మరేదీ కాదని అన్నారు. వైఎస్సార్సీపీ, సీఐటీయూ నాయకులు వాస్తవాలు కాకుండా తమకు అనుకూలమైన అబద్ధాలనే ప్రజల్లో రుద్దుతున్నారని విమర్శించారు.విమల్ విద్యా లయానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్ ఇన్-ఎయిడ్ పునరుద్ధరణ అంశంపై తాను కేంద్ర ఉక్కు, భారీవ్యవసాయ మంత్రిత్వశాఖలను అభ్యర్థించగా, వీఎస్పీ మేనేజ్‌మెంట్ నుంచి సమ్మతి లభించిన వెంటనే ఆమోదం జారీ చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు విష్ణుకుమా ర్‌రాజు, కోనతల రామకృష్ణ, ఏపీఎల్ఏ కార్యదర్శి, పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు, రెవెన్యూ శాఖ ప్రతినిధులు హాజరయ్యారు.

# సీలేరులో ఘనంగా పోలి పాడ్యమి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 21:**అల్లూరి జిల్లా జీకే వీధి మండలం సీలేరులో కార్తీక మాస వ్రతం ఘనంగా ముగిసింది. భక్తులు స్థానిక నదిలో తెల్లవారుజామున స్నానాలు చేసి, భక్తి శ్రద్ధతో దీపాలను వదిలి కార్యక్రమాన్ని ఆచరించారు. శుక్రవారం, పోలి పాడ్యమి సందర్భంగా మహిళలు సీలేరు రిజర్వాయర్ వద్ద 365 వత్తుల దీపాలను వెలిగించి నదిలో వదిలారు. అనంతరం భక్తులు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# కనక మహాలక్ష్మి ఆలయంలో మార్గశిర మాసోత్సవాలకు శుభారంభం





### ప్రత్యేక పూజలతో వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 21** :శ్రీ శ్రీ శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మార్గశిర మాసోత్సవాలు శుక్రవారం భక్తినిష్ఠగా ప్రారంభమయ్యాయి. దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని, గర్భగు డిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం అమ్మవారి మండపంలో మార్గశిర మాస పూజను సాంప్రదాయంగా చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడు తూ,"కోరికలు తీర్చే అమ్మవారి మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం చేయడం నా పూర్వ జన్మ సుకృతం" అని తెలిపారు. భక్తుల రద్దీ ఎక్కు వగా ఉండే ఈ మాసంలో దాదాపు 6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొ న్నారు. పోలి పాడ్యమి కావడంతో ఇప్పటి నుంచే పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారని చెప్పారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా దేవస్థానం అన్ని ఏర్పాట్లను చేపట్టిందని, ముఖ్యంగా అదనపు ప్రసాద కౌంటర్లు ఏర్పా టు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. నెల రోజు ల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో ప్రతి భక్తుడు సులభంగా దర్శనం పొందేలా దిశానిర్దేశాలు జారీ చేశామని తెలిపారు. కనక మహాలక్ష్మి అమ్మ వారి అనుగ్రహం విశాఖకు, ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి ఎల్లప్పుడూ ఉండాలి. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సకల ఐశ్వర్యాలతో ఉండా లని అమ్మవారిని మనసారా ప్రార్థించాను" అని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శోభారాణి, ఏఈఓ ఆనంద్, రాజేంద్ర, ఈఈ రమణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు






### ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీ శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలకు సర్వం సిద్ధం

**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 21**: పంచామృతాభిషేకం కలశస్థాపన,మండపారాధన, కుంకుమార్చన,వస్త్రాలంకరణ, దివ్య హారతితో తూర్పు నియోజకవర్గం ఆరిలోవ కాలనీ కనకమహాలక్ష్మి నగర్ లో శుక్రవారం ఆలయ అర్చకులు మురళి అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించి కలశ స్థాపనతో కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు సిహెచ్ సాయిబాబు కార్యదర్శి కేశవరావు మాట్లాడుతూ. ఈనెల 27 నుంచి మొదలుకొని డిసెంబర్ నెలలో 18 వ తారీకు వరకు నిర్వహించే మార్గశిర మాసోత్సవాలు ఆలయ కమిటీ భక్తుల కోసం అని ఏర్పాట్లు చేసిందని, శుక్రవారం అమ్మవారి పంచాబురు పంచామృతాభిషేకం,కలశ స్థాపనతో కార్యక్రమాలు ప్రారంభించామని, మార్గశిర మాసంలో శుక్రవారం లో అమ్మవారికి ఉదయం 10 గంటల నుండి విశిష్ట పూజలు శుక్రవారం జరుగుతాయని భక్తులందరూ విశిష్ట పూజల్లో పాల్గొనవలసిందిగా వారు తెలియజేశారు. మార్గశిర మాసంలో భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కరుణ కటాక్షాలకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# దారేల సచివాలయం పరిధిలో వైద్య శిబిరం ఏర్పాటు





– డాక్టర్ నిఖిల్ ఆధ్వర్యంలో చిన్నారులకు స్క్రీనింగ్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబరు 21.**మండలంలో గల దారెల సచివాలయం పరిధిలో వైద్యులు నిఖిల్ ఆధ్వర్యంలో చిన్నారుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో ప్రతి ఒక్క పిల్లవానికి న్యూమోనియా గురించి స్క్రీనింగ్ చేశారు. నవజాత శిశువులు, పిల్లలకు తల్లులు సంరక్షణ విధానాన్ని గూర్చి వివరించారు. చలికాలంలో పిల్లల పట్ల తల్లులు ఏవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలో, న్యూమోనియాని త్వరగా ఎలా గుర్తించాలో, పిల్లల యొక్క శ్వాస విధానంలో ఏదైనా తేడా జరిగితే ఎలా గుర్తించాలనే దానిపైన అవగాహన కల్పించినట్లు వైద్యులు తెలిపారు. సంవత్సరంలోపు పిల్లలు 11మందితో పాటు సంవత్సరం వయసు దాటిన 12 మంది చిన్న పిల్లలను స్క్రీనింగ్ చేశామన్నారు. పంచాయతీ పరిధిలో గల కోడపుట్టు, పాతునిపుట్టు, వర్ధన్ పుట్టు, పెద్దపుట్టు, చివుకుచింత గ్రామానికి చెందిన పిల్లలకు స్క్రీనింగ్ చేశామని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపంలో జాబ్ మేళా









### జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణబాబు

### నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా కీలక అడుగు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 21** : విశాఖపట్నం, మల్కాపురం, మరిడిమాంబ కళ్యాణ మండపంలో నిర్వహించిన జాబ్ మేళాను పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ గణబాబు ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో నిరుద్యోగ యువత సంఖ్య ఎక్కువ. అందుకే ప్రతి మూడు నెలలకు ఒకసారి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తాం. ఈరోజు నిర్వహించిన మేళాలో సుమారు 25 కంపెనీలు పాల్గొనడం విశేషం" అని చెప్పారు.

**యువతకి మరిన్ని అవకాశాలు..**

నిరుద్యోగులు, ఉద్యోగార్థులు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ పొందితే పరిశ్రమల్లో మంచి అవకాశాలు లభిస్తాయని ఆయన సూచించారు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఇలాంటి జాబ్ మేళాలు యువతకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

**విశాఖలో పెట్టుబడుల పెరుగుదల – పరిశ్రమల విస్తరణ..**

ఇటీవలి కాలంలో విశాఖపట్నం వైపు అనేక కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని గణబాబు తెలియజేశారు.

"పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు విశాఖలో నిర్వహించిన సిఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషికి నిదర్శనం. పరిశ్రమలు వస్తే యువతకు అధికంగా ఉద్యోగావకాశాలు సృష్టించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కూటమి ప్రభుత్వ నాయకులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యోగార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు.

# రోలుగుంటలో మినీ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు కోసం వినతి పత్రం




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే వీధి మండలం, దారకొండ పంచాయితి రోలుగుంట గ్రామంలో మినీ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని గిరిజన సమాఖ్య జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రోలుగుంటలో సుమారు 25 కుటుంబాలు, 160 మంది జనాభా ఉండగా, 5 ఏళ్ల దాటిన చిన్నపిల్లల సంఖ్య 20 మంది ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుత అంగన్వాడి కేంద్రం గ్రామం నుండి సుమారు ఒక కిలోమీటర్ దూరంలో ఉండడం వలన పిల్లలు చిన్న గంగవరం వాగు దాటిన తరువాత మాత్రమే చేరవలసి, వర్షాకాలంలో ఇది ప్రమాదకరమవుతుందని, పిల్లలకు ఫ్రీ స్కూల్, ఆటలు లేక ఇండ్లకే పరిమితం అవుతున్నాయని విన్నతి పత్రంలో పేర్కొన్నారు. తల్లితండ్రులు పనులకు వెళ్ళినప్పుడు పిల్లలను కూడా తీసుకెళ్ళాల్సి వస్తున్న పరిస్థితి ఉందని కూడా తెలిపారు. వినతి పత్రంలో రోలుగుంటలో మినీ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేసి, ఒక టీచర్ నియమించి చిన్నపిల్లలకు పోషకాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిల్లో బలరాం, డి. జయరాం తదితరులు పాల్గొన్నారు.

# మండపల్లి, మర్రిపాకలు, జర్రిగొంది గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందించాలి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 21:**జీకే వీధి మండల మాజీ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముక్కలి రాములమ్మ, కొయ్యూరు మండలం యు.చీడిపాలెం, మఠం, బీమవరం పంచాయతీల మర్రిపాకలు, జర్రిగొంది, మండపల్లి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు. అందులో మంజూరు అయిన రోడ్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభించబడకపోవడం వలన గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. జర్రిగొంది గ్రామ ప్రజలు రేషన్ బియ్యం కోసం సుమారు 30 కిలోమీటర్లు నడిచి, కాలువలు దాటిన తరువాత జిసిసి డిపోకు వెళ్లి బియ్యం తీసుకోవాల్సి వస్తోంది. అందువల్ల, పెద్ద అగ్రహారం జిసిసి డిపోలో వారి రేషన్ కార్డులను సరిపడే విధంగా మార్పు చేయాలని కూడా ఆమె అభ్యర్థించారు. మంజూరు అయిన రోడ్ల నిర్మాణాలను ఈ ఏడాది లోపు ప్రారంభించి పూర్తి చేయాలని, గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని, తద్వారా స్థానిక ప్రజల సమస్యలను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కాకతీయ పాడి పబ్లిక్ స్కూల్ 42వ వార్షికోత్సవంలో : పల్లా







**గాజువాక: పెన్ పవర్, నవంబర్ 21**

పిల్లలు విద్యార్థి దశ నుండే సేవ గుణం అవాలంబించుకోవాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక కాకతీయ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పల్లా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ , స్కూల్ 42వ వార్షికోత్సవ వేడుకల్లో భాగస్వామ్యం చేసినందుకు స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల ఎదుగుదలకు క్రమశిక్షణ ప్రధాన పాత్ర పోసిస్తాదని, పిల్లలకు క్రమశిక్షణ అధ్యాపకులతో పాటు తల్లిదండ్రుల వలన కూడ రావాలని అన్నారు. గత 42 ఏళ్లుగా గాజువాకలో కాకతీయ స్కూల్,విద్యార్థులను ఉన్నత స్థితిలో వుండే దిశగా సేవాలాందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మాండవ రవికుమార్, డైరెక్టర్ మాండవ ప్రణీత్, శ్రవణ్ షిప్పింగ్ అధినేత సాంబశివరావు, దస్పల్ల గ్రూప్ అధినేత రాఘవేంద్రరావు ,స్కూల్ ప్రిన్సిపాల్ పీవీ ధనలక్ష్మి, స్కూల్ జనరల్ మేనేజర్ ఝాకీ అహ్మద్ ఖాన్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# 13 వ వార్డు లో పోలి పాడ్యమి అన్నసమారాధన



**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 21**:జీవీఎంసీ 13 వ వార్డు లో కార్తీక మాస పోలి పాడ్యమి పర్వదిన సందర్భంగా ఆరిలోవ ఉమా రామలింగేశ్వర ఆలయం వద్ద మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని స్వామి వారిని దర్శించుకకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నసమారాధన ప్రసాదాన్ని భక్తులకు అందించారు ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు,టిడిపి సీనియర్ నాయకులు,ఆలయ కమిటీ అధ్యక్షులు పొత్రకండ దర్మారావు. వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి,స్థానిక సంఘ పెద్దలు, టీడీపి కార్యకర్తలు,ఆలయ కమిటీ భక్తులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటింన వరాహ పుష్కరిణిలో భక్తుల దీపోత్సవం





**శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో పోలిపాడ్యమి**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 21 :** పోలిపాడ్యమి పర్వదినం సందర్భంగా సింహాచలం కొండ దిగువన ఉన్న పవిత్ర వరాహ పుష్కరిణి ఈ రోజు సాక్షాత్ దేవాలయ ఉత్సవ వాతావరణాన్ని తలపించింది. తెల్లవారుజాము నుంచే భక్తుల సందడి ప్రారంభమై, ఉదయం గంటలు గడిచే కొద్దీ పుష్కరిణి పరిసరాలు ఘనమైన దీపాల వెలుగులతో కాంతులీనాయి. భక్తులు, ముఖ్యంగా మహిళలు, తమ ఇంట్లలో నైవేద్యంగా సిద్ధం చేసిన నెయ్యి దీపాలు, కొబ్బరికాయలు, పూల మాలలు తీసుకొని వరాహ పుష్కరిణి వద్దకు తరలివచ్చారు. తమ కోరికలు తీర్చాలని ప్రార్థిస్తూ, మొక్కుబడులను నెరవేర్చుకుంటూ పుష్కరిణి జలంలో దీపాలను వదిలారు. వేలాది దీపాల వెలుగులు పుష్కరిణి నీటిపై ప్రతిబింబించి ఆ ప్రాంతాన్ని సుందరదృశ్యంగా మార్చాయి.

భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకొని, దేవస్థానం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పుష్కరిణి చెరువు చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసి, నీటిలోకి దిగే ప్రాంతాలను నియంత్రించారు. ఎటువంటి అపశృతి చోటుచేసుకోకుండా ఈతగాళ్లతో కూడిన ప్రత్యేక కమాండోలు, దేవస్థానం భద్రతా సిబ్బంది, పోలీస్ అధికారులు సర్వత్రా నిఘా పెట్టారు. పుష్కరిణికి వచ్చే ప్రధాన మార్గాలలో పోలీసులు ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించారు. ద్విచక్ర వాహనాలు, ఆటో రిక్షాల రాకపోకలను క్రమబద్ధీకరించి భక్తుల రాకపోకకు అంతరాయం లేకుండా చూసుకున్నారు.
భక్తుల ఉత్సాహం అపారంగా ఉత్సవ సందర్భంగా చిన్న పిల్లలు, వృద్ధులు, కుటుంబాలతో వచ్చిన భక్తులు దేవాలయంలో ప్రత్యేక దర్శనాలు స్వీకరించారు. కొందరు భక్తులు వరాహస్వామివారి పురాణాలను చిన్నారులకు వివరిస్తూ కనిపించారు. పుష్కరిణి వద్ద స్థానిక గ్రామస్థులు కూడా సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనడంతో పండుగ వాతావరణం మరింత చక్కగా సాగింది. పోలిపాడ్యమి సందర్భంగా ఇలాంటివి ప్రతి ఏడాది జరుగుతాయన్నా, ఈసారి భక్తుల హాజరు మరింతగా పెరిగిందని దేవస్థానం అధికారులు తెలిపారు. పుష్కరిణి ప్రాంతం ఇంతటి దీపాలతో వెలిగిపోవడం అరుదైన దర్శనం అని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం మీద, ఈ రోజు వరాహ పుష్కరిణి వెలుగు వెలుగుల మధ్య భక్తిశ్రద్ధలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మికత ఒకే వేదికపై మేళవించిన ప్రత్యేక పర్వదినంగా నిలిచింది.

# కార్తీక అన్న సమారాధనలో పాల్గొన్న బెహరా భాస్కరరావు





**భక్తిశ్రద్ధల మధ్య కార్తీకమాస పోలి పాడ్యమి పర్వదినం**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 21 :** జీవీఎంసీ 92వ వార్డు, నందమూరినగర్‌లోని శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి, శ్రీ సీతారామ స్వామి మరియు శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయాల్లో కార్తీక మాస పోలి పాడ్యమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తిజనసందోహంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పుణ్య సందర్భంలో జరిగిన కార్తీక అన్నసమారాధన కార్యక్రమం శోభాయమాన వాతావరణంలో సాగింది. ఈ వేడుకకు జనసేన పార్టీ కీలక నాయకుడు బెహరా భాస్కరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన ఆయన మొదట స్వామివారిని దర్శించుకుని, వేదమంత్రోత్తరాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం ఆలయ పురోహితుల నుండి తీర్థప్రసాదాలు స్వీకరించారు.
తరువాత ఆయన చేతుల మీదుగా అన్నసమారాధన కార్యక్రమానికి ప్రారంభం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సేవాభావంతో, సత్సంకల్పాలతో సాగిన ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఆలయ పరిసరం సంప్రదాయ రీతిలో ధ్వజాలు, దీపాలంకరణలతో నిండిపోగా, కార్తీక మాసం ప్రత్యేకతను ప్రతిబింబించేలా ధార్మిక కార్యక్రమాలు నిర్వహించబడాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ధవళ గోపాల్, బండారు నాగేశ్వరరావు, నీలాపు మహాలక్ష్మి రెడ్డి, ధవళ మోహన్, రాము మాస్టర్, సిమ్మ గురుమూర్తి, రాజు, జెర్రిపోతుల ఈశ్వరరావు, ఏనుగుల పాపారావు, కంపర సత్తిబాబు, రామారావు తదితరులు పాల్గొని సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. స్థానిక భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు కూడా ఈ పండుగ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రత్యేకంగా సహకరించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ కార్తీక మాసం సేవాభావానికి ప్రతీక. ఇలాంటి పుణ్యక్షణాల్లో అన్నసమారాధన కార్యక్రమాలు సామాజిక ఐక్యతను, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సమస్త భక్తులు, సేవాదారులు పాల్గొనడంతో ఈ వేడుక ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# దెందులూరు నియోజకవర్గంలో వెల్లువెత్తిన స్వచ్ఛత స్ఫూర్తి





**ఏలూరు నవంబర్ 21 పెన్ పవర్ :** దెందులూరు నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో శుక్రవారం పలు గ్రామాలలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో క్లీన్-గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి,ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ జిల్లా పంచాయతీ అధికారి అనురాధ సహా పలువురు ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులుసిబ్బంది పాల్గొన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాల, పెదపాడు మండలం వట్లూరు, దెందులూరు మండలం దెందులూరు, ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామాల్లో ఉత్సాహంగా సాగిన క్లీన్ %డ% గ్రీన్ విలేజ్ కార్యక్రమం నిర్వహించారు స్వయంగా వీధులను శుభ్రం చేస్తూ, మొక్కలు నాటుతూ, పారిశుధ్య కార్మికులను సత్కరిస్తూ, ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో స్వచ్ఛత స్ఫూర్తిని ప్రజల్లో నింపారు.

**పెదపాడు మండలంలో**

వట్లూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రూ.30 లక్షల రూపాయల స్వచ భారత్ నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ (40 బాలికల టాయిలెట్స్) ను ప్రారంభోత్స వం చేశారు. దెందులూరులో వేస్ట్ మేనేజ్మెంట్ కోసం అవసరమైన షెడ్స్ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు.
కొబ్బరి వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణకు మరో షెడ్ ఏర్పాటుకు చర్యలు – గత టిడిపి వైసిపి ప్రభుత్వ హయాంలో ఏలూరు మార్కెట్ యార్డ్ లో నిరుపయోగంగా మారిన 80 కెనటిక్ వాహనాలను స్వచ్ఛంద కార్పొరేషన్ పట్టాభితో కలిసి ఎమ్మెల్యే ప్రభాకర్ పరిశీలించారు. గ్రామాల్లో చెత్త సేకరణ తరలింపుకు ఉపయోగించే యంత్రాలను మరమ్మత్తులు చేసి తిరిగి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ ను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని వీధులను శుభ్రం చేయడం, చెత్తను ఏరివేయడం, మొక్కలు నాటడం, వేస్ట్ మేనేజ్మెంట్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. పారిశుధ్య కార్మికులను సత్కరించడం, స్వచ్ఛతపై ర్యాలీలు నిర్వహిస్తూ, గ్రామస్తులకు కార్యక్రమం ఆవశ్యకతను వివరించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను భూమిలో కలవకుండా చెత్త సేకరించే అంశాలపై , గ్రామాలను శుభ్రత పరిశుభ్రత గా ఉంచడంతోపాటు మరింత పచ్చదనంగా ఉంచే అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, దుగ్గిరాల పంచాయతీ కార్యదర్శి రాజా సాయి కృష్ణ, దుగ్గిరాల పంచాయతీ సర్పంచ్ గుంజా క్రీస్తు మణి మధు బాబు, ఉపసర్పంచ్ చింతమనేని శివగోపాల్, ఆయా గ్రామాల కార్యదర్శులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్టార్టప్‌ల నుంచి పరిశ్రమల దిశగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కృషి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21:**స్థానిక రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యకలాపాలను నోడల్ అధికారి వై మేఘా స్వరూప్ తో కలిసి జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, స్టార్టప్ ప్రారంభ దశలో ఉన్న పలు ఉత్పత్తులు, ఇన్నోవేషన్ నమూనాలను పరిశీలించారు. పరిశ్రమలకు, యువ స్టార్టప్‌లకు బలమైన వేదికగా మారాలని ఆమె స్పష్టం చేశారు. కడియం నర్సరీ పూల వ్యర్థాల ను సమర్థవంతంగా 100 శాతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బయో గ్యాస్ ఉత్పాదకత సాకారం అయ్యేలా ఆర్ ఎమ్ సి కమిషనర్ తో కలిసి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రతినిధులను కోరారు. కలెక్టర్ కీర్తి చేకూరి బోర్డు ఆఫ్ డైరెక్టర్లు తో కలిసి నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో, "రిసెర్చ్ టు మార్కెట్" మోడల్‌ను అమలు చేయడానికి సంబంధించి విద్యాసంస్థల భాగస్వామ్యం కీలకం అని పేర్కొన్నారు. , జేఎన్టీయూ కాకినాడ, నన్నయ్య యూనివర్శిటీ వంటి సంస్థల మద్దతుతో ఇంక్యుబేషన్, శిక్షణ, మెంటరింగ్ కార్యక్రమాలను బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా లో నమోదు చేసుకున్న 199 స్టార్టప్‌లలో సుమారు 100 సంస్థలు సఫలీకృతం కావడం అభివృద్ధి అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.
అసంఘటిత రంగాలను నిర్వహిత రంగాలుగా మార్చడం, హార్టికల్చర్ ఆక్వా, అగ్రి ప్రాసెసింగ్ రంగాల్లో విలువ జోడింపును పెంచడం, ఫైనాన్స్ – మార్కెట్ – టెక్నాలజీ అనుసంధానం కల్పించడం వేగవంతం చేయాలని ఆదేశించారు. పరిశ్రమల పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య మోడల్‌ను జిల్లా అమలు చేస్తుందని అన్నారు. ప్రతి రంగానికి ప్రత్యేక ఆక్సిలరేషన్ ప్రోగ్రామ్‌లు, స్టార్టప్ మెంటరింగ్, మార్కెట్ లింకేజెస్, రిసెర్చ్ అనుసంధానం, ఫైనాన్స్ కనెక్టివిటీ వంటి అంశాలను సమగ్రంగా అమలు చేస్తామని జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు. స్థానిక యువత, పారిశ్రామికవేత్తలు రతన్ టాటా ఇన్నోవేషన్ కార్యకలాపాలను వినియోగించుకోవాలని కోరారు.
గ్రీన్ కో సంస్థ తరఫున వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్న పి. రాంబాబు రతన్ టాటాలో నూతన పరిశ్రమలు, స్టార్టప్‌లు ఏర్పడేందుకు పరిపూర్ణ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. స్థానికులు ఆర్ టి ఐ హెచ్ సంస్థ తరఫున పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గ్రీన్ కో కు ఇంక్యుబేషన్ స్థాపనకు కూడా సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.
జిల్లా పరిశ్రమల అధికారి వానిధర్ రామన్, జిల్లా పరిశ్రమల ప్రమోషన్ అధికారి టి.వి. సూర్యప్రకాశ్, రతన్ టాటా నోడల్ టీమ్ సభ్యులు, విద్యాసంస్థల ప్రతినిధులు కలిసి, లో నమోదు చేసిన 199 స్టార్టప్‌ల పురోగతిని వివరించారు. ఎన్ ఐ టి ఆదిత్య యూనివర్శిటీ, నన్నయ్య యూనివర్శిటీ తదితర సంస్థలు ఇన్నోవేషన్, స్కిల్ డెవలప్మెంట్, ఇంక్యుబేషన్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడానికి సిద్ధమని పేర్కొన్నారు. త్వరలో ఒప్పందాలు కుదుర్చుకునేందుకు సమన్వయం కొనసాగు తుందన్నారు.

## వుడయార్ శిల్పాశ్రమంలో కార్తీక వన కళారాధన - కళాకారుల సత్కారంతో వేడుక వైభవంగా





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 21.**తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డులోని వుడయార్ శిల్పాశ్రమంలో గురువారం నిర్వహించిన కార్తీక వన కళారాధన కార్యక్రమం కళారసికులను అలరించింది. సంస్కృతి, సాంప్రదాయాల నడుమ 100 మంది కళాకారులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమాన్ని కళామయంగా మార్చారు.
అంతర్జాతీయ మహిళా శిల్పి, శిల్పాశ్రమం ఫౌండర్ శ్రీమతి దేవికా రాణి వుడయార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 25 మంది మహిళా కళాకారులను సన్మానించారు. కళా సేవతో పాటు పేదలకు విద్య, వైద్య రంగాల్లో సేవ చేస్తూ గత 25 సంవత్సరాలుగా శిల్పాశ్రమం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తోందని దేవికా రాణి వుడయార్ తెలిపారు.
కార్యక్రమంలో కిలాడి ప్రసాద్, %ఖ.ఖ%.రాజు, నాట్యాచార్య తగరంపూడి మురళీకృష్ణ, %వీ=% ప్రసాద్, ఏలూరి జగదీష్, మాస బాబురావు, ఎస్కే కాసిమ్, పొన్నాడ ప్రకాష్, సిరా కొండలరావు, %జ౧%. వంశీకృష్ణ, శ్రీమతి లక్ష్మి, తణుకు కళాకారుడు రమణ తదితరులు పాల్గొన్నారు.
బోనం వెంకటలక్ష్మి బృందం లలిత పారాయణంతో కార్యక్రమాన్ని ఆరంభించగా, అనంతరం కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలతో శిల్పాశ్రమం కళామయ వాతావరణంగా మారిందని నిర్వాహకులు తెలిపారు.

## ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఎమ్మెల్యే కి వినతి పత్రం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 21 :** ఏజెన్సీలోని ఆరోగ్య శాఖలో ఖాళీలను గిరిజనులకు కేటాయించాలని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కోరి వినతిపత్రం అందజేశారు .కె ఆర్ పురం ఐటీడీఏ పరిధిలో అర్హులైన గిరిజనులకు ఆరోగ్య శాఖలో పదోన్నతులు కల్పించాలని కోరారు .ఏజెన్సీలో పీహెచ్ లో ఉన్న ఖాళీలను గిరిజనులతో భర్తీ చేయాలని కోరారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే బాలరాజు ఉన్నతాధికారులకు తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు జిల్లా ప్రెసిడెంట్ సున్నం శ్రీరాములు దొర, వైస్ ప్రెసిడెంట్ తెల్లం పోచమ్మ, ప్రధాన కార్యదర్శి వెట్టి వెంకటేశ్వరరావు, జిలుగుమిల్లి మండలం అధ్యక్షులు కురం ప్రసాదు ,మెంబర్ కే రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మదిన వేడుకల్లో బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 21.**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత వర్ష జన్మదిన వేడుకల లో భాగంగా తాడేపల్లిగూడెం %ఙూ% చెరువు వద్ద గల శ్రీ సత్యసాయి సేవా సమితి లో గురువారం మూడవ రోజు కార్యక్రమాలు భక్తి, ఆధ్యాత్మిక శోభల మధ్య సాగాయి.బ్రహ్మశ్రీ గాదె శ్రీరామచంద్ర మూర్తి బ్రహ్మత్వంలో శ్రీ సత్యసాయి గాయత్రి హోమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలలో భాగమయ్యారు.వేడి నిర్వహకులు మాట్లాడుతూ, ఈ నెల 23వ తేదీన స్వామి వారి జన్మదినోత్సవం సందర్భంగా జరిగే మహా నారాయణ సేవను స్థానిక శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభిస్తారని తెలిపారు.
సాయంత్రం సత్యసాయి విద్యాలయానికి చెందిన బాలబాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, భజనలు, నృత్య ప్రదర్శనలు, భక్తి గీతాలు భక్తులను అలరించాయి. స్వామి స్ఫూర్తితో విద్యార్థులు చూపిన ప్రతిభకు ప్రేక్షకులు అభినందనలు తెలిపారు.
కార్యక్రమంలో ఆకుల సవీన్ బాబా, తోట తిరుపతి రాయుడు, సూర్యచంద్రరావు, మల్లిఖార్జునరావు, శోభనాద్రి రావు, అడ్డాల రాంబాబు, రమేష్, సంగీత విజయ సాయి, తోట రాధికారాణి, కొండలక్ష్మి, రమాదేవి, మీరాకుమారి, శ్రీలక్ష్మి, ఆలపాటి లక్ష్మీకుమారి, ధనలక్ష్మి, రామలక్ష్మి, వెంకటరమణ, వరలక్ష్మి, బలుసులమ్మ, తులసి, రత్నం, లవకుమారి తదితరులు పాల్గొన్నారు.భక్తుల హాజరుతో ప్రాంగణం పునీతమవగా, స్వామివారి హారతితో మూడవ రోజు కార్యక్రమాలు ముగిశాయి.

## స్టూడెంట్ ఎమ్మెల్యేగా లోకేష్ - అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు




**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 21:**రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో ఈ నెల 26న జరగనున్న విద్యార్థుల మాక్ అసెంబ్లీకి అలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి అనసూరి లోకేష్ కుమార్ స్టూడెంట్ ఎమ్మెల్యేగా ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో లోకేష్‌ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దుశ్శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రేరణతో విద్యార్థులకు లభిస్తున్న ఈ అవకాశం ఎంతో విలువైనదని, ప్రతిభావంతులకు మాత్రమే దక్కే గుర్తింపని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని లోకేష్ కుమార్ కు సూచించారు.
కొత్తపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించనున్న లోకేష్‌కు ఎమ్మెల్యే సత్యానందరావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు21:**అంగన్వాడీ కార్యకర్తల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో 20మంది అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా అప్గ్రేడ్ చేసిన నియామక పత్రాలను ఆయన శుక్రవారం అందజేశారు.
మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా అప్‌గ్రేడ్ చేస్తూ, కార్యకర్తల జీతాలను రూ.7,000 నుంచి రూ.11,500కి పెంచినందుకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో 20 మందికి అవకాశం లభించిందని, మరో నలుగురు సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం టీచర్లుగా అప్‌గ్రేడ్ అవుతారని చెప్పారు. కొత్తపేట మండలంలో 10 మంది, రావులపాలెం మండలంలో 8 మంది, ఆత్రేయపురం మండలంలో ఇద్దరకి అంగన్వాడీ కార్యకర్తలు టీచర్లుగా పదోన్నతి పొందారని వివరించారు. చిన్నారులకు ఎంతోకాలం సేవ అందించిన వీరికి ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపుకు తాము సంతోషిస్తున్నామని అన్నారు.
అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల భవనాలను త్వరితగతిన పూర్తి చేసే చర్యలు చేపట్టామని చెప్పారు. స్కూళ్లలో ఖాళీ భవనాలు ఉంటే వాటిని అంగన్వాడీ కేంద్రాలుగా మార్చేందుకు ఐసీడీఎస్ సూచిస్తే మరమ్మతులు చేసి అందజేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## కళ్లాలుగా మారిన ప్రధాన రోడ్లు



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 21:**మండలంలోని రాజమహేంద్రవరం వెళ్లే రహదారి వ్యవసాయ కళ్లాలుగా మారడంతో ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రస్తుతం వరి పంట చేలు కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వాహనాలు తిరిగే రోడ్లపై వడ్లు ఆరబోయడం వల్లతరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా వడ్ల కుప్పలు రోడ్లపై ఆరబోయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో పాటు ఇక్కట్లుకు గురవుతూ ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. రోడ్లపై వడ్ల కుప్పలు వేయడంతో వాహన చోదకులు జారిపడి ప్రమాదానికి గురవుతున్నారు. ఇనగంటి వారి పేట, కాటవరం, ముగ్గళ్ళ , గ్రామాల్లో అధికంగా జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై వడ్ల కుప్పలు వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు పలువురు కోరుతున్నారు.

# యాంటీబయోటిక్స్ అతి వాడకం ప్రమాదకరం






**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్21 :** యాంటీమైక్రోబియల్ రెసిస్టన్స్ అవగాహన వారోత్సవాలు శుక్రవారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల నుంచి 24 వరకు జరుగుతున్న "ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవేర్‌నెస్ వారం" సందర్భంగా, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ (జీఎంసీ), లో వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా కె. శివ ప్రసాద తెలియ చేశారు. దీనిపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు డిబేట్ పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. మెడిసిన్ 2వ సంవత్సరం విద్యార్థి కె. ప్రియతమ్, ఏ ఎం ఆర్ పై ప్రభావవంతమైన పోస్టర్ రూపొం దించారు. తదుపరి దేవ్ ఆదిత్య థోమర్, మెడిసిన్ 3వ సంవత్సరం - డిబేట్ పోటీలో యాంటీబయోటిక్స్ విశ్లేషణాత్మక ప్రదర్శన ఇచ్చారు. పోటీల్లో పై సమాజం ఎందుకు స్పందించాలి అనే అంశంపై పోటీదారులు శాస్త్రీయంగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేసి, ప్రజల్లో అవగాహన పెంపు అవసరాన్ని నొక్కిచెప్పారు. ప్రజా బాధ్యతగా వ్యవహరించి, యాంటీబయోటిక్స్‌ను అవసరం ఉన్నప్పుడే వాడాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈనెల 21న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో నిపుణులు పేర్కొన్నారు. మైక్రోబయాలజీ విభాగం అధిపతి డా. యం. భారతీ
యాంటీ మైక్రోబియల్ స్టీవార్డ్‌షిప్ ప్రాముఖ్యతను వివరించారు. యాంటీ బయోటిక్స్‌ను తప్పుగా, అధికంగా వాడటం మానవాళి ఆరోగ్యానికి పెను ముప్పని హెచ్చరించారు. కమ్యూనిటీ మెడిసిన్ అధిపతి డా. బి. శ్రీనివాస్ నాయక్ విచ్చలవిడిగా యాంటీబయోటిక్ వాడకాన్ని తగ్గించకపోతే భవిష్యత్ తరాలు తీవ్రమైన ప్రమాదాలను ఎదుర్కొంటాయని తెలిపారు. అసోసియేట్ ప్రొఫెసర్ డా. వి.వి. దుర్గాప్రసాద్, మానవులు మాత్రమే కాదు, పెంపుడు జంతువులకు కూడా అనవసర యాంటీబయోటిక్స్ ఇవ్వడం నివారించాలన్నారు. పర్యావరణ సమతౌల్యం కాపాడగలమని చెప్పారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సి. హెచ్. ఉదయ్ కుమార్, డా. పి. సుశీల, డా. ఆనంద్ సత్యతేజ్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కమిషనర్ రాహుల్ మీనా
409 మంది లబ్ధిదారులకు గృహ రుణ పత్రాల పంపిణీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21 :**పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. శుక్రవారం ఆనం కళా కేంద్రం లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) - 2.0 కింద 409 మంది లబ్ధిదారులకు రూ. 10.22 కోట్ల విలువైన గృహ రుణ మంజూరు పత్రాలను వారు పంపిణీ చేశారు. నగర కమిషనర్ రాహుల్ మీనా సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో నగరంలో రూ.15 కోట్ల వ్యయంతో 3,097 ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి నుంచి ఇచ్చిన దాఖలాలు లేవని.. కూటమి ప్రభుత్వం రూ. 2.50 లక్షల సాయాన్ని అందజేస్తున్నట్లు వివరించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర వాటాగా రూ. లక్ష సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు ఉచిత ఇసుక పథకం కింద ఒక్కో ఇంటికి సుమారు 20 టన్నుల ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. సదరం స్లాట్ బుకింగ్ ఓపెన్ అయిందని, అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకుంటే జనవరి మాసంలో కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనేది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కల అని పేర్కొన్నారు. రాష్ట్రానికి మరో 5 లక్షల నూతన ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. కమిషనర్ రాహూల్ మీనా మాట్లాడుతూ పీఎంఏవై %-% 2.0 ద్వారా ప్రభుత్వం అర్బన్ ఏరియాలలో రూ. 2.50 లక్షల సాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర వాటాగా రూ. లక్ష సాయాన్ని అందిస్తున్నట్లు వివరించారు. వీటితో పాటు ఎస్సీ, బీసీ వర్గాలకు అదనంగా రూ. 50 వేలు., ఎస్టీలకు రూ. 75 వేలు., పీవీజీటీలకు రూ. లక్ష అదనంగా ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరక్టర్ దాసరి ప్రియ సౌజన్య, పీడీ(హౌసింగ్) బుజ్జి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ యానాపు యేసు, అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, ఈఈ(ఇంజనీరింగ్) అలీ, ఈఈ(హౌసింగ్) రాజ్ కుమార్, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని శబరిమలలో పూజలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21**: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో రూరల్ నియోజకవర్గం వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేద ప్రజల కష్టాలు తీరాలంటే రాబోయే రోజుల్లో జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ, సీనియర్ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి(పార్లమెంట్) ప్రముఖ న్యాయవాది గొందేసి శ్రీనివాసులు రెడ్డి సహకారంతో శబరిమల యాత్ర చేసినట్లు ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైసీపీ ట్రేడ్ యూనియన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ముద్దాల తిరుపతిరావు (అను) తెలియజేశారు. శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే రోజుల్లో జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే పేదల కష్టాలు తీరుతాయని, ప్రతి పేదవాడు ఉన్నతంగా చదువుకోవాలన్న, పేదల సంక్షేమం కోసం జగన్ ముఖ్య మంత్రి కావాలని అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమండ్రి రూరల్ ఇంచార్జ్ మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ నాయకత్వంలో పనిచేయడం ఆనాటి జక్కంపూడి రామ్మోహన్ రావు నాయకత్వంలో పనిచేసినట్లుగా ఉందని ముద్దల అను తెలిపారు. చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ నియోజవర్గంలో పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తున్నారన్నారు. జగన్ నాయకత్వంలో రాజమండ్రి రూరల్ లో వచ్చే సారి విజయ పతాకం ఎగరవే స్తామని ముద్దాల విశ్వాసం వ్యక్తం చేశారు.

## వై రామవరం లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం



**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 21 :** మండల కేంద్రమైన వైరామవరంలో శుక్రవారం ఉదయం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.
గ్రామాల పరిశుభ్రతలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండలంలోఉన్న పంచాయతీలలో పనిచేస్తున్న క్లాప్ మిత్రలు, గ్రీన్ గార్డ్స్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, వార్డ్ మెంబర్లు, వివో ప్రెసిడెంట్,ఎస్ హెచ్ జి లీడర్స్, డిప్యూటీ ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పేకట్టి ఎం రాజ్ కుమార్, సామర్లకోట నుండి ఈటిసి ఉద్యోగులు పాల్గొన్నారని తెలిపారు.

## యర్రవరం గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం.




**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 21:** మండల పరిధి
యర్రవరం గ్రామంలో సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీఓ రామరాజు వర్మ,ఆధ్వర్యంలో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కార్యక్రమం లో భాగంగా తీమ్5- క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం లో భాగంగా గ్రామంలో అభయాంజనేయ స్వామి గుడి వద్ద, పంచాయతీ కార్యాలయం వద్ద, గ్రామంలో పలు వీధుల్లో గ్రీన్ అండ్ గ్రీన్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, ఎంపీడీవో రవికుమార్ వర్మ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు,క్లాప్ మిత్రాలు, వి ఓ లు పలువురు నాయకులు ముందుగా వందేమాతర గీతం ఆలపించారు. అనంతరం మండల వ్యాప్తంగా వచ్చిన గ్రీన్ అంబాసిడర్ లతో
గ్రామంలో పలు ప్రాంతాలలో జీరో వెస్ట్ సేకరణ కార్యక్రమం చేపట్టారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ఎంపీడీఓ ,డిప్యూటీ ఎంపీడీఓ ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏలేశ్వరం వెలుగు కార్యాలయంలో గ్రీన్ అంబాసిడర్ (పారిశుద్ధ్య కార్మికులు) కు శిక్షణా తరగతులకు నిర్వహించనున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్సా. ప్రసాద్,మైరాల కనకారావు, గంగిరెడ్ల మణికంఠ, బండారు సూరిబాబు ,పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఆర్ వీరబాబు, వివోలు పారిశుధ్య కార్మికులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్న ముదునూరి మురళి కృష్ణంరాజు







**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 21 :** నియోజకవర్గ వైయస్సార్సిపి నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు శుక్రవారం ప్రత్తిపాడు మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాచపల్లి గ్రామంలో చిన్న సారిపల్లి వారి గంగాలమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనసమారాధన మహోత్సవంలో పాల్గొన్న మురళిరాజు అన్నదాన కార్యక్రమం కోసం 5 వేల రూపాయలు విరాళం అందజేశారు. ధర్మవరం గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రారంభమైన చతుర్ధ సప్తాహ మహోత్సవాల మొదటి రోజుకు కమిటీకి వారికి 8 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్, సర్పంచ్ సారిపల్లి లోవలక్ష్మి, ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి నానిబాబు, వోమ్మి వెంకటరమణ, గొర్రెల రాంబాబు, నార్పిరెడ్డి వీరబాబు, ద్రాక్షరపు సత్తిబాబు, సమాన శివాజీ, ఎంపీటీసీ నానిపల్లి చంటి, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, గంగాలమ్మ కమిటీ సభ్యులు మరియు కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధి, భక్తి కార్యక్రమాల ప్రోత్సాహం, గ్రామీణ ప్రజలతో అనుబంధం పెంపొందించడంలో భాగంగా మురళిరాజు పర్యటనలు కొనసాగుతాయని స్థానిక నాయకులు తెలిపారు.

## పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇవ్వండి: ఆర్డీవో శ్రీకర్





**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు21:**పుస్తకాలను ఇష్టంతో చదవడం వల్ల జ్ఞానం, మనోవికాసం పెరుగుతాయని,అందుకే ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్నిఅలవాటు చేసుకోవాలని కొత్తపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పి. శ్రీకర్ సూచించారు. కొత్తపేట శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభను గ్రంథ పాలకురాలు కుంచే సునీత ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో శ్రీకర్ మాట్లాడుతూ టీవీ,సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించి పుస్తకాలకు సమయం కేటాయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ,ఆటలతో పాటు తల్లి సూచన ప్రకారం'బారిష్టర్ పార్వతీశం'పుస్తకం చదివినట్లు,ఆ పుస్తకం తనలో మంచి ఆలోచనలను పెంపొందించిందని చెప్పారు.గ్రంథ పఠనం విద్యార్థులలో విజ్ఞానం,ఆలోచనా శక్తిని పెంచుతుందనీ,అందుకే పఠనానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో చిత్రలేఖనం, వ్యాసరచన, పాటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. అనంతరం గ్రంథ పాలకురాలు సునీత, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎస్. వీరన్న, జాయింట్ సెక్రటరీ కూచి మంచి సుధాకర్, రిటైర్డ్ లైబ్రేరియన్ చామకూర నాగేశ్వరరావు తదితరులు ఆర్డీవో శ్రీకర్‌ను దుస్సాలు,పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట తహసీల్దార్ వై. రాంబాబు,వీఆర్వోలు వీరేంద్ర,ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం,కె. శ్రీనివాస్,కుసుమ అనూష, లలిత తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యం గా ప్రభుత్వం చర్యలు

గోదావరిలో చేప,రొయ్య పిల్లలను వదిలిన కలెక్టర్ కీర్తి చేకూరి , ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21**
ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ధవళేశ్వరం కంచర్ల ఘాట్ వద్ద గోదావరిలో 50 లక్షల చేపపిల్లలు, 5 లక్షల రొయ్యపిల్లలను విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, మత్స్యకార కుటుంబాల సంక్షేమం ప్రభుత్వానికి ప్రాధాన్యమని తెలిపారు. చేపల వనరుల పెంపుతో పాటు, లైసెన్స్ వ్యవస్థను కచ్చితంగా అమలు చేయడం తో ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వ పథకాల పరిధిలోకి తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 4 వేల మంది వేట వృత్తిలో ఉన్నప్పటికీ, అనేక మంది లైసెన్స్ లేకుండా పని చేస్తుండటాన్ని గుర్తించామన్నారు.


ఈ నెలాఖరులోగా ప్రతి మత్స్యకార కుటుంబం రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలనే దిశగా మత్స్య, రెవెన్యూ శాఖలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సచివాలయంలో రూ.120 (బోట్, నెట్), రూ.50 (విసురవల) ఫీజుతో లైసెన్స్ దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని, లైసెన్స్ పొందినవారికి గ్రూప్ ఇన్సూరెన్స్‌తో పాటు అన్ని పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. సభాధ్యక్షులు, రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, దేశంలో చేపల ఉత్పత్తిలో 25.64% , రొయ్యల ఉత్పత్తిలో 75% ఆంధ్రప్రదేశ్ నుండి వస్తుందని తెలిపారు. వ్యవసాయంతో పాటు సమాన ప్రాధాన్యంతో ఆక్వా రంగాన్ని కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రాష్ట్ర జీడీపీ , ప్రజల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మత్స్యకారుల జీవనాధారాన్ని కాపాడేందుకు చేపలు పెరిగే కాలంలో వేట నిషేధాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని బుచ్చయ్య చౌదరి తెలియ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ మత్స్యకారుల సహకార సంఘ ఇద్దరు అధ్యక్షులకు సత్కారం,ఫిష్ సీడ్ ఫామ్, మొంత తుఫానులో ఉత్తమ సేవలను అందించినందుకు ఉత్తమ గ్రామ మత్స్య సహాయకులకు సత్కారం, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల లో యుజి , పిజీ విద్యార్థులకు గ్రాడ్యుయేట్ ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ విజయవంతంగా పూర్తి చేసిన 30 మందికి సర్టిఫికెట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జేడీ ఫిషరీస్ ఎన్. నిర్మలా కుమారి, మత్స్య కారులు స్థానిక ప్రజా ప్రతినిధులు మండల నాయకులు మత్స్యేటి ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన డైరెక్టర్ పందురి అప్పారావు, పుక్కళ్ల రాజు, తలారి మూర్తి, ఎడ్ల మహేష్, గుర్రాల వెంకట్రావు, ఆళ్ల ఆనందరావు, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, పంచాయితీ కార్యదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 21:**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అభివృద్ధి పనులు వేగం పందుకోనున్నాయి. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి పలు పనులకు శుభారంభం చేశారు. స్వాతంత్ర సమరయోధుల స్థూపాన్ని మరో అనుకూల ప్రదేశంలో పునరావస్థాపన చేసే పనులు ప్రారంభించారు.తరువాత ఆలయ పరిసరాల్లో ఉన్న సమస్యలు, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని క్యూ లైన్ల ఏర్పాటు, సౌకర్యాల విస్తరణపై అర్చకులతో అధికారులు సమీక్షించారు. భక్తులందరికీ మరింత మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.


## సంఘ సేవకులు, కైలాస భూముల నిర్మాత పట్టపగలు కు సతీ వియోగం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 21, :** సంఘ సేవకులు, కైలాస భూముల నిర్మాత పట్టపగలు వెంకట్రావు సతీమణి శ్రీమతి పట్టపగలు అనంత రామలక్ష్మి, శుక్రవారం ఉదయం నోటి క్యాన్సర్ వ్యాధికి చికిత్స పొందుతూ విశాఖపట్నం అపోలో హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. శ్రీమతి అనంత రామలక్ష్మి 1954 సంవత్సరం జనవరి నెలలో ముమ్మిడివరం గ్రామం లోని మండే వెంకట్రావు, శ్రీమతి అచ్చియమ్మ దంపతులకు ముగ్గురు సంతానం లో ప్రథమ కుమార్తెగా జన్మించారు. శ్రీమతి అనంత రామలక్ష్మి మెట్రిక్ వరకు చదువుకున్నారు. తర్వాత 1969 వ సంవత్సరంలో వేమగిరికి చెందిన పట్టపగలు వెంకట్రావు తో వివాహము జరిగినది. ఈ దంపతులకు నలుగురు ఆడపిల్లలు కాగా శ్రీమతి అనంతలక్ష్మి సంఘ సేవలో ముందు ఉంటూ రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి తరపున ఇన్నర్ వీల్ క్లబ్ చైర్మన్ గా పనిచేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సొంతంగా అనంత సేవానికేతన్ సంస్థ ను స్థాపించి బొమ్మూరులోని బబ్బర్ సింగ్ కాలనీలో గృహ నిర్మాణాలు జరిపారు. నగరం లో మంగళవారం పేట లోని మున్సిపల్ స్కూలును దత్తత తీసుకుని భవనాలు నిర్మించి ఫర్నిచర్, విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ లు అందజేశారు. సంఘ సేవలో భర్త పట్టపగలు వెంకట్రావుకు చేదోడు వాదోడుగా ఉంటూ శ్రీమహకాళే శ్వరాలయం నిర్మాణంలో పాలుపంచు కున్నారు. అనంతసేవానికేతన్ నుంచి సమాజంలో సేవా కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తులను, ప్రముఖులను గుర్తించి అనంత సేవా పురస్కారాలను ప్రధానం చేసేవారు. శ్రీమతి అనంతలక్ష్మి పార్థివ దేహాన్ని విశాఖపట్నం నుంచి శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు మల్లిన నగర్ లోని స్వగృహం వద్దకు చేరుతుంది. ప్రజలు, బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం శనివారం ఉదయం 11 గంటల వరకు ఉంచి నగరంలోని ఇన్నిస్ పేటలోని రోటరీ కైలాసభంలో పంచ క్రియలు జరుపుతారు. అనంతలక్ష్మి మృతి వార్త తెలిసి పలువురు నగర ప్రముఖులు , యాదవ సంఘాల పెద్దలు పట్టపగలు వెంకట్రావు ను సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## జిల్లాలో ఈ నెల 22న ఉపాధి హామీ పై గ్రామ సభలు

– డ్వామా పిడి ఎమ్ నాగ మహేశ్వర రావు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21**
జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల 22వ తేదీన ఉపాధి హామీ పథకం పై గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. నాగ మహేశ్వర రావు శుక్రవారం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకతను చేరువ చేయడం, సేవలను గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి తేవడం ఈ గ్రామ సభల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సేవలను ప్రజల ముందుకు తీసుకువచ్చేందుకు ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామ సభల్లో కొత్త జాబ్ కార్డు దరఖా స్తులను స్వీకరించి మంజూరు చేయాలని, ఇటీవల ఈ%-%కెవైసీ సమస్యల కారణంగా రద్దైన లేదా తొలగించిన జాబ్ కార్డులను మళ్లీ పరిశీలించి అర్హులైన వారికి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి శ్రామికులు , గ్రామ ప్రజలు ఈ గ్రామ సభల్లో పాల్గొని, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## ఎస్సీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల ను వేధిస్తున్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21:**స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ఉన్న ఎస్ సి కాలేజీ బాయ్స్ హాస్టల్ నె%శీ%:1 విద్యార్థులకు సరియైన భోజనం పెట్టలేదని , కాలేజీ కు వెళ్లే సమయానికి బ్రేక్ ఫాస్ట్ పెట్టలేదని అడిగినందుకు విద్యార్థులను వేదిస్తున్న వార్డెన్ కె ప్రభావతి విద్యార్థులను వేదిస్తున్నరని బి.ఎస్.పి జిల్లా ప్రెసిడెంట్ పట్నాల విజయ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ నక్కా వెంకటరత్నం రాజు ఆరోపించారు.

అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్, జిల్లా సోషల్ వెల్ఫేర్ హాస్టల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని నగర బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు.

శుక్రవారం స్థానిక బహుజన పార్టీ కార్యాలయం లో జరిగిన సమావేశంలో నాయకులు డిమాండ్ చేసారు. గత రెండు మూడు నెలలనుండి స్థానిక కాలేజీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ కె. ప్రభావతి విద్యార్థులకు సరియైన భోజనం పెట్టకుండా ఇబ్బంది పెడుతుంద ని, విద్యార్థులు అడిగితే వారిపై పోలీస్ స్టేషన్లో కేసులు పెడుతున్నారని విమర్శించారు. దళిత విద్యార్థులని చూడకుండా విద్యార్థులను వేదిస్తున్నారని పై అధికారుల వద్ద కు న్యాయం చేస్తారని వెళితే హాస్టల్ వార్డెన్లను ఆఫీస్ కి పిలిపించి బెదిరించి భయభ్రాంతులకు గురించేస్తున్నారని ఆరోపించారు. దళిత విద్యార్థులకు రక్షణ కరువైందని వాపుతున్నారు. పోలీస్ స్టేషన్ కు పిలిచి వార్డెన్ కి సరియైన భోజన సదుపాయాలు కల్పించాలని సూచన చేసిన రోజు నుండి ఇంకా వేధింపులు ఎక్కువైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 17న పై విషయాన్నీ కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ కి పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ వేధింపులపై విచారణ జరిపించి సదరు వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ అర్బన్ ఇంచార్జ్ ఇసుకపట్ల రాంబాబు కలక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ విచారణ లో విద్యార్థులను బెదిరించకుండా ఉండేందుకు తమను కూడా విచారణలో భాగం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో బి.ఎస్.పి జిల్లా ప్రెసిడెంట్ పట్నాల విజయ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ నక్కా వెంకటరత్నం రాజు, కొల్లాటి అబ్బులు, కొండపల్లి సూరిబాబు, కొనాల లాజర్, మోర్త మోహన్ కృష్ణ, మోర్త రామ్ మోహన్, కొత్తపల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కేడర్ లో కుమ్ములాటలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అమలు చేయడంపై దృష్టి సారిస్తుంటే.. నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్లు కొట్టుకుంటున్నారు. అనేక నియోజకవర్గాల్లో టీడీపీలో గ్రూపులు బయలుదేరాయి. కొత్తగా చేరిన వారికి, పాతగా వచ్చిన వారికి మధ్య గ్యాప్ ఏర్పడింది. ఎన్నికయిన ఎమ్మెల్యేల తప్పిదం కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఎమ్మెల్యేలు తమకు అనుకూలురైన కొందరికే కాంట్రాక్టు పనులతో పాటు నామినేటెడ్ పదవులను ఇస్తుండటంతో ఇక దక్కని వారు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని భావించినా అది సాధ్యం కావడం లేదు. మంత్రి నారా లోకేశ్ కు ఈ విషయం చెప్పాలనుకున్నా అందుకు సమయం చిక్కడం లేదు..దీంతో అనేక నియోజకవర్గాల్లో వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. పార్టీ అగ్ర నాయకత్వం తప్పిదం లేకపోయినా స్థానిక నాయకత్వం కారణంగానే ఇటువంటి తప్పిదాలు, విభేదాలు ఎక్కువవుతున్నాయని తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలే సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. నియోజకవర్గంలో తాము పడుతున్న ఇబ్బందులు పార్టీ హైకమాండ్ దృష్టికి వెళతాయని వారు సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్నారు. దీంతో పార్టీ పరువు రోడ్డున పడుతుంది. అంతే కాదు.. సోషల్ మీడియాలో పడుతున్న వాటిని మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం కూడా చంద్రబాబు, లోకేశ్ దృష్టికి తీసుకెళ్లడం లేదన్న ఆరోపణలు కూడా చేస్తున్నారు. అసంతృప్తిని కప్పి ఉంచితే అది ఎన్నికల సమయానికి బయటపడుతుందన్న భావన టీడీపీ అభిమానుల్లో వ్యక్తమవుతుంది. తాజాగా సత్యవేడు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను ఆ పార్టీ కార్యకర్త నూతలపాటి హరిప్రసాద్ చౌదరి చేసిన పోస్టు వైరల్ గా మారింది. అతని పోస్టును చూసి చాలా మంది కార్యకర్తలు తమ నియోజకవర్గంలోనూ ఇంతేనని కామెంట్స్ పెడుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. సత్యవేడు ఎమ్మెల్యేగా ఆదిమూలం ఉన్నప్పటికీ అక్కడ హేమలత, గంగాప్రసాద్, నరసింహయాదవ్, మునస్వామియాదవ్, పద్మరాజు నాటి తిరుగుబాటు అభ్యర్థి చెరుకురసం రమేష్ బాబులు పార్టీలో పనిచేసిన వారికి అన్యాయం చేస్తున్నారని హరిప్రసాద్ చౌదరి ఆరోపించారు. పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా అధిష్టానం నిర్ణయించిన శంకర్ రెడ్డి టీడీపీ ఓటమి కోసం పనిచేసిన వారిని పక్కన కూర్చొని పెట్టుకొని వారికి ప్రాధాన్యం ఇస్తూన్నారన్నారు. దీంతో పార్టీ కోసం నిజంగా కష్టపడ్డ నాయకుల్లో కష్టాలు అంతర్మథనం ప్రారంభమై తిరిగి గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయనిచెప్పారు. ఇదే పరిస్థితి అనేక నియోజకవర్గాల్లో నెలకొందని అనేక మంది సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# మార్చి 15 నుంచి టెస్ట్ ఎగ్జామ్స్



బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

పదోతరగతి పరీక్షలను మార్చి 15 లేదా 21 నుంచి నిర్వహించడానికి విద్యాశాఖ సన్నద్ధమైంది. ఈసారి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. పూర్తి సాంకేతికత వాడుకొని ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించారు. పరీక్ష సెంటర్ నిర్ణయం నుంచి సిబ్బంది నియామకం వరకు అన్నింటినీ అమరావతి నుంచి చేపట్టనున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇంటర్ ప్రాక్టికల్స్‌కు, పండగలతో పదోతరగతి విద్యార్థులకు ఎక్కడా ఇబ్బంది రాకుండా పరీక్షల షెడ్యూల్‌ను నిర్ణయించనున్నారు. అందుకే మార్చి 16 లేదా 21 తేదీ నుంచి పరీక్షలు జరగనున్నాయి. 11 రోజుల పాటు జరిగే పరీక్షలకు ఆదివారం మినహా వేరే రోజు సెలవు రాకుండా ప్లాన్ చేస్తున్నారు.పదో తరగతి పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇవాళ రేపు విడుదల చేసే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. పరీక్షల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సాఫీగా టెన్షన్ లేకుండా పరీక్షలు రాసుకునేలా ఏర్పాట్లు చేయనున్నారు. సెంటర్‌కు సులభంగా చేరుకునేలా సాంకేతికతను వాడుకోనున్నారు. విద్యార్థులకు కేటాయించిన పరీక్ష సెంటర్ అడ్రెస్‌ను క్యూఆర్ కోడ్ ద్వారా హాల్‌టికెట్‌పై ముద్రిస్తారు. దీంతో సెంటర్‌కు ఈజీగా చేరుకొనేలా ప్లాన్ చేస్తున్నారు. పరీక్ష కేంద్రం ఎంపిక నుంచి సిబ్బంది నియామకం వరకు అన్నింటినీ ఇప్పటి వరకు జిల్లా విద్యాశాఖాధికారులు పర్యవేక్షించే వాళ్లు. ఇప్పుడు ప్రభుత్వ పరీక్షల డైరెక్ట్ విభాగం వీటిని పర్యవేక్షిస్తోంది. రాష్ట్ర స్థాయి నుంచే కేంద్రం, కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బందిని నియామకం చేపడతారు. పరీక్షలు నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న పాఠశాలలను ముగ్గురు ఉన్నతాధికారుల టీం పరిశీలిస్తుంది. అక్కడ ఉండే పరిస్థితులు, ఇతర సౌకర్యాలను తనిఖీ చేస్తుంది. అన్నీ అనుకూలంగా ఉంటే వారికి పరీక్ష కేంద్రం అనుమతి ఇస్తుంది. పదో తరగతి పరీక్షల టైంలోనే ఇంటర్ ప్రాక్టికల్స్ ఉన్నందున జూనియర్ కాలేజీలలో సెంటర్ ఇవ్వకూడదని నిర్ణయించారు. ఒక్క పరీక్ష కేంద్రాల ఎంపిక మాత్రమే కాకుండా పరీక్షలు సజావుగా సాగేందుకు సిబ్బంది నియామకం కూడా నేరుగా రాష్ట్ర స్థాయి నుంచే చేపడతారు. చీఫ్ సూపరింటెండెంట్లు, విభాగ అధికారులు, ఇన్విజిలేటర్లు అందర్నీ కూడా డీజీఈ కార్యాలయం నుంచే నియమిస్తారు. గ్రేడ్-2 హెచ్ఎంలు, స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు, ఇతరుల వివరాలను ఆన్‌లైన్‌లో తీసుకుంటారు. వాటి ఆధారంగా నియామకాలు చేపడతారు. వాటిని ఆయ పాఠశాలలకు పంపిస్తారు. మరోవైపు తీసుకొని ఎంపిక చేసి, వాటి జాబితాలను జిల్లాలకు పంపనున్నారు.

# జనం ఉంటేనా బయటకు వస్తారా...

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

జగన్మోహన్ రెడ్డి తన తీరు మార్చుకోవడం లేదు. తాను ఇంటి నుంచి బయటకు వస్తే జనం ఉండాల్సిందేనని చెబుతున్నారు. అది మృతుల కుటుంబాలకు పరామర్శకు వెళ్లినా.. లేకుంటే కోర్టు కేసులకు హాజరైనా.. బల ప్రదర్శన తప్పదు. చివరకు జైల్లో ఉన్న తమ వారిని పరామర్శించేందుకు వెళ్లినా అక్కడ జగన్ మామయ్య అంటూ గుక్క తిప్పుకునే ఏడ్చే సీన్లు ఉండాల్సిందే. ఎందుకంటే తాను ఎలివేట్ కాలేనన్న ఆందోళన జగన్మోహన్ రెడ్డిలో నిత్యం ఉంటుంది. అయితే తాజాగా ఆయన ఈరోజు హైదరాబాద్ వెళ్లారు. చాలా రోజులకు సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఎక్కడికక్కడే జన సమీకరణ స్పష్టంగా కనిపించింది. చక్కటి చిరునవ్వుతో చేతులెత్తి నమస్కరిస్తూ వారిని ఉత్తేజపరిచారు జగన్మోహన్ రెడ్డి. తాను కోర్టుకు వెళుతున్నాం అన్న విషయం కూడా మరిచిపోయి చిరునవ్వుతో.. వెకిలి నవ్వుతో వారిని ఉత్తేజపరిచారు.ఎందుకో జగన్మోహన్ రెడ్డి జనాన్ని మరిచిపోలేకపోతున్నారు. జనం లేకపోతే తన నాయకత్వం మరింత బలహీనం అవుతుందని భావిస్తున్నారు. దానికి కారణాలు లేకపోలేదు. ఎందుకంటే జనం సెంటిమెంటు నుంచి పుట్టిందే ఆయన పార్టీ. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో,
అంతులేని సానుభూతి ఉన్న సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాదులు వేశారు జగన్మోహన్ రెడ్డి. అదే సెంటిమెంట్తో గోడలు కట్టారు. అడ్డగోలుగా స్లాబ్ కూడా వేశారు. ఇప్పుడు అందులో నిరంతరాయంగా నివాసం ఉండేందుకు అదే సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు. అందులో భాగమే తాను ఇంటి నుంచి బయటకు అడుగుపెట్టిన మరుక్షణం జనం కనిపించాలన్న తపన ఆయనది. కానీ జనం దానిని కోరుకోవడం లేదు. జనం ఆలోచన అంతా గడిబిడి వాతావరణం కాదు. చాలా పీస్ ఫుల్ గా ఆలోచిస్తున్నారు ఏపీ ప్రజలు. దానిని గుర్తించలేని స్థితిలో ఉన్నారు జగన్మోహన్ రెడ్డి.ఒక ప్రభుత్వం ఎలా నడపాలో జగన్మోహన్ రెడ్డిని చూసి నేర్చుకోవచ్చు. అయితే ఆయన గొప్పలా పాలించారు అని చెప్పడం లేదు కానీ. జగన్ లా పాలించకపోవడం అసలైన పాలన. ఇప్పుడు చంద్రబాబుచేస్తోంది అదే. జగన్మోహన్ రెడ్డి మాదిరిగా హడావిడి లేదు. బయటకు వెళితే జన సమీకరణ లేదు. కేవలం ఒక్కరే చంద్రబాబు వాహనంలో వెళ్తున్నారు. ఒకే ఒక్క గ్రామ ప్రజల మధ్య పథకాలను ప్రారంభిస్తున్నారు. పవన్ కళ్యాణ్ సైతం ఒంటరిగానే అడవికి వెళ్తున్నారు. రక్షణగా మందీ మార్బలం లేదు. ప్రభుత్వంలో ఉన్నామన్న దర్పం లేదు. అధికార పార్టీ వారు సింపుల్ గా ఉన్నారు. అధికారం నుంచి ప్రతిపక్షంలో మారిన వారు మాత్రం అదే దర్పాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈరోజు జగన్ హైదరాబాదులో అడుగుపెట్టిన మరుక్షణం భాగ్యనగరం ప్రజలకు చుక్కలు కనిపించాయి. అయితే జై కొట్టిన జనానికి ఇది కనిపించలేదు. జై కొట్టిన వారికి కనిపించలేదు. ఎటోచ్చి మిగతా ప్రజలే ఛీ కొడుతున్నారు.

# జగన్ కు బ్యాడ్ టైమేనా

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై నమోదయిన కేసుల విషయం చివరి దశకు చేరుకున్నట్లే కనిపిస్తుంది. ఇప్పుడు బీజేపీ కూడా జగన్ కు సాయం చేసే పరిస్థితుల్లో కనిపించడం లేదు. ఆంధ్రప్రదేశ్ లో సొంతంగా అధికారంలో రాకపోయినా దానికి టీడీపీ, జనసేన అండగా ఉంది. అందుకే జగన్ ను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టే అవకాశాలున్నాయని అనేక మంది సీనియర్ రాజకీయ విశ్లేషకులు కూడా అభిప్రాయపడుతున్నారు. జగన్ వల్ల బీజేపీకి ప్రత్యక్షంగా ప్రయోజనం ఉండదు. అలాగని ఇప్పటి వరకూ నష్టం లేదు. పరోక్షంగా జగన్ తమకు అన్ని రకాలుగా సహకరిస్తున్నాడు. ఆ ఒక్క కారణంతోనే ఇన్నాళ్లు కేసుల విషయంలో చూసీ చూడనట్లు భారతీయ జనతా పార్టీ వ్యవహరించిందంటున్నారు. ఇప్పటి వరకూ ప్రధాని నరంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆశీస్సులు జగన్ కు పుష్కలంగా ఉన్నాయి. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి ఇన్ని సార్లు వచ్చినా జగన్ ను ఒక్క మాట కూడా మాట్లాడలేదు. జగన కూడా రాష్ట్రంలో తన ప్రత్యర్థి పార్టీలు బీజేపీతో జత కట్టినా బీజేపీని ఒక్క మాట అనడం లేదు. అలాగే కేంద్ర ప్రభుత్వానికి ఏం అవసరమొచ్చినా కమలం పక్కనే నిలబడుతున్నారు. కాంగ్రెస్ తనకు ప్రధాన శత్రువు కావడంతో బీజేపీకి మద్దతు ఇస్తుండవచ్చు. అందుకే ఏ బిల్లు విషయంలోనైనా,రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనైనా జగన్ నేరుగానే మద్దతిచ్చి మోదీ కి ఇష్టమైన వ్యక్తిగా మారాడు. అలాగే బీజేపీ విషయంలో ఒక్క విమర్శ కూడా చేయకుండా జాగ్రత్త పడుతున్నారు. కానీ బీజేపీ తన వైఖరి మార్చుకోవడానికి అనేక కారణాలుంటాయి. బీజేపీకి కూడా దక్షిణాదిన అందులో ఆంధ్రప్రదేశ్ లో తమ బలం పెంచుకోవడం అవసరం. అది జగన్ వల్ల సాధ్యం కాదు. కూటమితో ఉంటే సీట్ల సంఖ్య పెంచుకోవచ్చు. అధికారంలో ఒక రాష్ట్రంలో ఉన్నామన్న సంతృప్తి పొందవచ్చు. కానీ జగన్ వల్ల రాజకీయ ప్రయోజనం కొన్నింటికే పరిమిమై ఉంటుంది. ఈ విషయం గ్రహించిన బీజేపీ తన పంథాను మార్చుకోవచ్చన్న సూచనలు బలంగా అందుతున్నాయి. తమకు జగన్ కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యమని భావిస్తే జగన్ కు రానున్న కాలంలో కష్టాలు తప్పవన్న సంకేతాలు ఇప్పటికే వస్తున్నాయి. జగన్ నేడు సీబీఐ కోర్టుకు కొన్నేళ్ల తర్వాత హాజరవ్వడాన్ని కూడా ఈ కోణంలోనే చూడాల్సి ఉంటుంది. అందుకే జగన్ కు రానున్నకాలం కష్టకాలమేనని ఖచ్చితంగా చెప్పొచ్చు.

# బోర్డర్స్ లో అడగడుగునా నిఘా

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



.ఆంధ్రా-ఒడిశా బోర్డర్.. షార్ట్‌కట్‌లో ఏవోబీ. ఈ ప్రాంతంలో మావోయిస్ట్‌ల కదలికలు..గత చరిత్ర అని ఇంతవరకూ భావించారు ఏపీ పోలీసులు. అయితే వరుసగా రెండు రోజులు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లు.. పోలీసుల ఆలోచనను మార్చేశాయి. దీంతో ఏవోబీలో ఇకపై నో మోర్ గేమ్స్ అంటూ వేట మొదలుపెట్టారు.వరుస ఎన్‌కౌంటర్లు.. మావోయిస్ట్ అగ్రనేతల కదలికలతో %ఆూదీ%లో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. రెండు రోజుల పాటు జరిగిన ఎదురు కాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా ఆరుగురు మవోయిస్ట్‌లు హతం కాగా.. మరునాడు బుధవారం ఉదయం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో టెక్ శంకర్‌తో పాటు మరో ఆరుగురు మావోయిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఏపీలోని వివిధ జిల్లాల్లో తలదాచుకున్న మరో 50 మంది మావోయిస్టులు పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో ఏపీలో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. ఏవోబీని షెల్టర్‌జోన్‌గా మార్చుకోవడానికి మావోయిస్టులప్రయత్నిస్తున్నారని..అందుకోసం ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిని రిక్రూట్‌మెంట్ చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు.ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు ఏపీలోకి తరలిరావడంతో పోలీసుల నిఘా ఒక్కసారిగా పెరిగింది. ఏవోబీతోపాటు తూర్పు గోదావరి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాల్లో భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లోనూ మావోయిస్టులు ఉన్నారేమోనన్న అనుమానంతో హైఅలర్ట్ ప్రకటించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీవైపు మావోయిస్ట్‌లు చొరబడకుండా పటిష్ట నిఘా వేసినట్టు పోలీస్ అధికారులు చెబుతున్నారు.2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయాలన్న కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా ఆదేశాలతో 2024 జనవరి నుంచి దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' మొదలైంది. ఈ క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. 2014లో 126 జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం ఉండగా.. 2024 నాటికి 38 జిల్లాలకు తగ్గిపోయింది. ఆ తర్వాత ఏడాదిన్నర వ్యవధిలోనే చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్, నారాయణపూర్, సుక్మా, జార?ండ్‌లోని వెస్ట్‌సింగ్ భూమ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలకు మాత్రమే మావోయిస్టు పార్టీ పరిమితమైంది. దీంతో ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకున్న మావోయిస్టులు.. సేఫ్‌జోన్ కోసం పట్టణాలు, నగరాల బాట పట్టారు. ఈ క్రమంలో అలెర్ట్ అయిన ఏపీ పోలీసులు.. మావోయిస్ట్‌లకు బోర్డర్‌లోనే

# క్షేత్రస్థాయి సంగతేంటీ... పవన్

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



జనసేన పార్టీ సంస్థాగతంగా ఆంధ్రప్రదేశ్ లో బలంగా లేదు. పవన్ కల్యాణ్ క్రేజ్.. ఇమేజ్ మీదనే అది ఆధారపడి ఉంది. అయితే మొన్నటి వరకూ ఒక ఎత్తు. పవన్ కల్యాణ్ ను పవర్ లో ఎవరూ చూడలేదు. అధికారంలో లేనప్పుడు ఉండే క్రేజ్ కంటే అధికారంలో ఉన్నప్పుడు ఉండే ఇమేజ్ కు చాలా తేడా ఉంటుంది. మైండ్ సెట్ లోనూ నాయకుల్లో మార్పు వస్తుంది. అధికారంలోకి రాకముందు ప్రశ్నించడానికే వచ్చామంటారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించడమే మానేస్తారు.క్షేత్ర స్థాయిలో ఉన్న ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నడుచుకుంటేనే పార్టీ మనుగడ సాధ్యమవుతుంది. ఈ విషయం అనేక రాష్ట్రాల్లో అనేక మంది విషయాల్లో వెల్లడయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.ఉపముఖ్యమంత్రిగా మాత్రం... జనసేన అధినేతగా పవన్ కల్యాణ్ నిజాయితీ పరుడే.ప్రశ్నించే తత్వం ఉన్న నాయకుడే. కానీ ఉప ముఖ్యమంత్రిగా ఆయన నోరు విప్పితే ప్రతిపక్షంపైనే విరుచుకుపడుతున్నారని, అధికార పార్టీ నేతల అరాచకాలను ప్రశ్నించలేకపోతున్నారన్న ఆవేదన, ఆక్రోశం క్యాడర్ లోనూ, కాపు సామాజికవర్గంలోనూ ఉంది. అనేక విషయాల్లో పవన్ కల్యాణ్ మౌనంగా ఉండటం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో జనసేన నేతలను, క్యాడర్ ను ఎమ్మెల్యేలు, మంత్రులు పట్టించుకోకపోవడాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. తాము కష్టపడి పనిచేసిన దానికి ఫలితం లేకుండా పోయిందన్న ఆవేదన, నిరాశ, నిస్పృహలు పార్టీ ముఖ్య కార్యకర్తల్లోనూ, పవన్ వీరాభిమానుల్లోనూ వ్యక్తమవుతున్నాయి.కూటమి పార్టీలు కలసి ఉంటే గెలుస్తామని బిందాస్ గా కూర్చోవడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. గత ఎన్నికల్లో అందరం కలసి పనిచేస్తేనే హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ వచ్చిందని, ఇప్పుడు వందకు పైగా నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన పనిచేసే పరిస్థితులు లేవన్నది పవన్ కల్యాణ్ గుర్తిస్తే మంచిదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు జరిగి రెండేళ్లు కాకముందే ఈ పరిస్థితి ఉంటే రాను రాను ఇది మరింత పెరుగుతుందని, అది పార్టీకి నష్టం చేకూరుతుందని కొందరు పార్టీ అభిమానులు సోషల్ మీడియా వేదిక ద్వారా వార్నింగ్ చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పటికైనా నియోజకవర్గాల్లో క్యాడర్, నేతల విషయంలో సీరియస్ యాక్షన్ కు దిగాల్సిందేనని పట్టుబడుతున్నారు. మరి ఏం జరుగుతందో చూడాలి.

# వ్యక్తిగతంగా తీసుకుంటున్న నేతలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఒకప్పుడు రాజకీయాలు హుందాగా ఉండేవి. నేతల మధ్య సంబంధాలు కూడా అదే స్థాయిలో ఉండేవి. రాజకీయాలలో వ్యక్తిగత కక్షలకు ఆస్కారం ఉండేది కాదు. పైగా నేతలు రాజకీయాలను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కొనసాగించేవారు. మిగతా సందర్భాలలో మానవ సంబంధాలను పెంపొందించుకోవడానికి ఇష్టపడేవారు.ఇప్పటి కాలంలో రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. రాజకీయాలను వ్యక్తిగత అంశంగా మార్చుకోవడం వల్ల నేతల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గు మంటున్నది. వ్యక్తిగత అంశాలను కూడా రాజకీయ నాయకులు వివిధ వేదికల వద్ద ప్రస్తావించడం.. కుటుంబ సభ్యుల వ్యవహారాలను కూడా బయటపెడుతుండడంతో రాజకీయాలు అంటేనే ఇబ్బందికరంగా మారిపోయాయి. నేతల భాష కూడా అత్యంత దారుణంగా ఉంటున్నది. ఇవన్నీ కూడా నేటి రాజకీయాలలో పతనమవుతున్న విలువలకు దర్పణంగా నిలుస్తున్నాయి. ఇలాంటి రాజకీయాలు ఇంకా ఎంతకాలం కొనసాగుతాయి.. ఇవన్నీ ఎక్కడ వరకు దారి తీస్తాయి అనే ప్రశ్నలకు ఎవరూ సమాధానం చెప్పలేకపోతున్నారు.తెలంగాణ రాజకీయాలలో ప్రస్తుతం కేటీఆర్ రేవంత్ రెడ్డి మధ్య విపరీతమైన పోటీ నెలకొంది. ఇద్దరు నేతలు నువ్వా నేనా అన్నట్టుగా విమర్శలు చేసుకుంటున్నారు. ఇటీవలి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రేవంత్ ను కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శిస్తే.. దానికి రెట్టింపు స్థాయిలో రేవంత్ కేటీఆర్ ను విమర్శించారు. అంతేకాదు రేవంత్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి కేటీఆర్ సొంత నియోజకవర్గం సిరిసిల్లలో ప్రధానంగా దృష్టి సారించారు. అక్కడ భూ అక్రమాలను బయటకు తీశారు. అయితే ప్రభుత్వం నియమించిన ఒక కలెక్టర్ వివాదాస్పదంగా వ్యవహరించడంతో రేవంత్ కాస్త ఇబ్బంది పడాల్సి వచ్చింది. చివరికి ఇటీవల ఓ మహిళ ఐఏఎస్ ను సిరిసిల్ల కలెక్టర్ గా నియమించారు. సిరిసిల్ల జిల్లాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. ఇందులో రేవంత్ రెడ్డి ప్రమేయం ఉండడంతో అది కాస్త చర్చకు దారి తీసింది.. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరమ్మ చీరలను మహిళా సంఘాలకు పంపిణీ చేసే విషయంపై ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్ కూడా మాట్లాడారు. అయితే ఆమె ఇంగ్లీష్ లో మాట్లాడుతుండగా రేవంత్ రెడ్డి కల్పించుకున్నారు.

# సౌతాఫ్రికాతో సెకండ్ టెస్ట్.. గిల్ ఔట్..
# పంత్ చేతికి కెప్టెన్సీ పగ్గాలు

**సౌతాఫ్రికాతో కీలకమైన రెండో టెస్టుకు ముందు అభిమానులకు టీమిండియా చేదు వార్త చెప్పింది. తొలి టెస్టులో మెడ కండరాల నొప్పితో బాధపడిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్, డాక్టర్ల సూచన మేరకు ఈ మ్యాచ్?కు దూరమయ్యాడు. మ్యాచ్ సమయంలో మళ్లీ నొప్పి తిరగబెట్టే ప్రమాదం ఉన్నందున అతడిని ఆడించి రిస్క్ చేయకూడదని జట్టు మేనేజ్?మెంట్ నిర్ణయించింది. స్క్వాడ్ నుంచి తప్పించింది. సెకండ్ టెస్ట్ కెప్టెన్సీ పగ్గాలను రిషబ్ పంత్?కు అప్పగించింది. సౌతాఫ్రికాతో సెకండ్ టెస్ట్ శనివారం నుంచి మొదలు కానుంది. గిల్ ఆడే అవకాశం లేదని బీసీసీఐ స్పోర్ట్స్ సైన్స్ టీమ్ శుక్రవారం ప్రకటించింది.**



**హైదరాబాద్ పెన్ పవర్:** రిషబ్ పంత్ ఇండియా 38వ టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ కీలక మార్పుతో పాటు తుది జట్టులో రెండు ముఖ్యమైన స్థానాలపై టీమ్ మేనేజ్‌మెంట్ తీవ్రంగా కసరత్తు మొదలుపెట్టింది. గిల్ స్థానంలో రిజర్వ్ బెంచ్‌లోని లెఫ్టాండ్ బ్యాటర్లలో సాయి సుదర్శన్ వైపు మొగ్గు చూపుతుండటం గమనార్హం. తొలి టెస్ట్‌లో మూడో నంబర్‌లో మెరుగ్గా ఆడిన వాషింగ్టన్ సుందర్‌ను కొనసాగించి, సుదర్శన్‌ను ఆరో నంబర్‌లో బ్యాటింగ్‌కు పంపే అవకాశం ఉంది.మరొక కీలక స్థానం స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, సీమ్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి మధ్య పోటీగా మారింది. అక్షర్ పటేల్ మెరుగైన బ్యాటింగ్ చేయగలడు. కానీ పిచ్‌పై పచ్చిక ఉండి బౌన్స్?కు అనుకూలిస్తే రైట్ హ్యాండ్ బ్యాటర్ నితీష్ రెడ్డికి సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా అవకాశం దక్కే చాన్స్ ఉంది. ఐదో బౌలర్‌గా నితీష్ రెడ్డి వస్తే పేస్ బౌలింగ్‌కు సపోర్ట్ లభించడంతో పాటు రైట్ హ్యాండ్ బ్యాటర్ల సంఖ్య కూడా పెరుగుతుందని టీమ్ మేనేజ్‌మెంట్ లెక్కలు వేస్తోంది. ఏదేమైనా తొలి టెస్ట్ ఓటమి తర్వాత సరైన కాంబినేషన్?ను ఎంచుకుని సిరీస్ సమం చేయడానికి ఇండియా వ్యూహాలను సిద్ధం చేసుకుంటోంది.

# స్మృతి మంధాన పెండ్లి.. వరుడి బ్యాక్ గ్రౌండ్ తక్కువ లేదుగా..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా విమెన్స్ క్రికెట్ టీమ్ వైస్ కెప్టెన్ స్మృతి మంధాన పెండ్లి పీటలు ఎక్కనుంది. తాను చాన్నాళ్లుగా ప్రేమిస్తున్న మ్యూజిక్ కంపోజర్, సింగర్ పలాష్ ముచ్చల్‌ను పెండ్లి చేసుకోనుంది. ఈ నెల 23న ఈ ఇద్దరి మ్యారేజ్ జరగనుంది. మహారాష్ట్రలోని సాంగ్లీలో జరిగే ఈ గ్రాండ్ వెడ్డింగ్‌కు సినీ, క్రికెటర్ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరవుతారని తెలుస్తోంది.

**రాజకీయ పుస్తకాలు**

ఇరు కుటుంబాలు పెండ్లికి సంబంధించిన ఏర్పాట్లలో మునిగిపోయాయి. నెల కిందటే ఇండోర్‌లో ఈ ఇద్దరి ఎంగేజ్‌మెంట్ జర్గగా.. ఈ విషయాన్ని స్మృతి ఇన్‌స్టా పోస్టులో ఇటీవలే వెల్లడించింది. స్మృతి – పలాష్ వెడ్డింగ్ కార్డు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# నేటి నుంచి టీమిండియాతో రెండో టెస్టు... దక్షిణాఫ్రికాకు గట్టి ఎదురుదెబ్బ

- **భారత పర్యటన మొత్తానికి దూరమైన కగిసో రబాడా**
- **పక్కటెముకల గాయంతో సిరీస్ నుంచి నిష్క్రమణ**
- **రబాడా స్థానంలో జట్టులోకి వచ్చిన లుంగి ఎంగిడి**
- **రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉన్న సౌతాఫ్రికా**
- **నేటి నుంచి రెండో టెస్టు**
- **భారత్‌లో చివరిసారిగా 2000 సంవత్సవరంలో సిరీస్ గెలిచిన సఫారీలు**



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇప్పటికే 1–0 ఆధిక్యంలో ఉన్న దక్షిణాఫ్రికా జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా గాయం కారణంగా రెండో టెస్టుకు కూడా దూరమయ్యాడు. పక్కటెముకల ఒత్తిడి గాయంతో బాధపడుతున్న అతడు.. గౌహతిలో జరిగే రెండో టెస్టుతో పాటు, ఆ తర్వాత జరగబోయే వైట్–బాల్ సిరీస్‌కు కూడా అందుబాటులో ఉండడని క్రికెట్ సౌతాఫ్రికా ప్రకటించింది.

కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టుకు కూడా రబాడా దూరమైన సంగతి తెలిసిందే. గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడం, నొప్పి ఇంకా కొనసాగుతుండటంతో అతడిని సిరీస్ నుంచి తప్పిస్తున్నట్లు సీఎస్ఏ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. రబాడా స్థానంలో ఇప్పటికే లుంగి ఎంగిడిని జట్టులోకి తీసుకున్నారు. రబాడా నాలుగు వారాల పాటు వైద్య పర్యవేక్షణలో ఉంటాడని, రెండో టెస్ట్ ముగిసిన తర్వాత దక్షిణాఫ్రికాకు తిరిగి వెళతాడని సీఎస్ఏ వివరించింది.

రబాడా గైర్హాజరీతో గౌహతి టెస్టులో సౌతాఫ్రికా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. కోల్‌కతా టెస్టులో మొత్తం 8 వికెట్లు పడగొట్టి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన స్పిన్నర్ సైమన్ హార్మర్ సఫారీ బౌలింగ్‌కు నాయకత్వం వహించాడు. అతడికి మరో స్పిన్నర్ కేశవ్ మహారాజ్‌తో పాటు, పేస్ ఆల్‌రౌండర్లు మార్కో యన్‌సెన్, వియాన్ ముల్డర్, కార్బిన్ బాష్ సహకారం అందించారు.గౌహతి టెస్టులో గెలిచి 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్టు సిరీస్ గెలవాలని టెంబా బవుమా సేన పట్టుదలగా ఉంది. చివరిసారిగా 2000వ సంవత్సరంలో హన్సీ క్రోన్యే కెప్టెన్సీలో దక్షిణాఫ్రికా జట్టు భారత్‌లో టెస్టు సిరీస్ కైవసం చేసుకుంది.

# కపూర్ బ్యూటీ మళ్లీ సర్‌ప్రైజ్



**మస్తీ 4 ప్రీమియర్ కోసం రెడ్ కార్పెట్ లుక్‌లో ఎల్నాజ్ నోరౌజీ స్టన్స్**



**లారిస్సా బోనేసి సొగసైన టీల్ గౌన్‌తో తల తిప్పింది**

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సోనమ్ కపూర్ మరోసారి అభిమానులను సర్‌ప్రైజ్ చేసింది. 2018లో వ్యాపారవేత్త ఆనంద్ ఆహుజాను వివాహం చేసుకున్న సోనమ్ కపూర్ 2022లో మొదటి సారి తల్లి అయింది. ఆ సమయంలోనూ తాను తల్లి కాబోతున్నాను అంటూ సర్‌ప్రైజింగ్ ఫోటోలు షేర్ చేసింది. బేబీ బంప్‌తో సోనమ్ కపూర్ షేర్ చేసిన ఫోటోలు ఆ సమయంలో చర్చనీయాంశం అయ్యాయి. స్టార్ హీరోయిన్ తల్లి కాబోతుంది అంటూ తెగ ప్రచారం జరిగింది. మొదటి సారి బాబుకు జన్మనిచ్చిన సోనమ్ కపూర్ దంపతులు అతడికి వాయు అని పేరు పెట్టారు. వాయు ఇప్పుడు మూడు ఏళ్ల వయసు పిల్లాడు. ఇంతలోనే అతడు అన్న కాబోతున్నాడు అంటూ అధికారికంగా ప్రకటన వచ్చింది. వాయు అన్న కాబోతున్నట్లుగా అధికారికంగా సోనమ్ కపూర్ ఫోటోలు షేర్ చేసి మరీ ప్రకటించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

**బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రెగ్నెంట్...**

సోనమ్ కపూర్ పింక్ కలర్ డ్రెస్‌లో బేబీ బంప్‌తో ఉన్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాధారణంగానే సెలబ్రిటీల యొక్క ప్రగ్నెన్సీ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. కానీ సోనమ్ కపూర్ యొక్క సెకండ్ ప్రెగ్నెన్సీ పెద్దగా చర్చ జరగలేదు. సోషల్ మీడియాలోనూ ఆమె ప్రెగ్నెన్సీ గురించి ప్రచారం జరగలేదు. దాంతో అసలు విషయం ఏంటో అనేది క్లారిటీ లేదు. ఇప్పుడు నెశోనమ్ కపూర్ నుంచి క్లారిటీ వచ్చింది. ఆమె బేబీ బంప్ తో ఫోటో షూట్ ఇచ్చింది. దాంతో ఒక్కసారిగా అంతా సర్‌ప్రైజ్ అయ్యారు. సాధారణంగా అయితే సోషల్ మీడియాలో ప్రచారం జరిగి ఆ తర్వాత విషయాన్ని కన్ఫర్మ్ చేస్తారు. కానీ సోనమ్ కపూర్ సెకండ్ ప్రెగ్నెన్సీ విషయం గురించి వార్తలు రాకపోవడంతో ఇప్పుడు అంతా సర్‌ప్రైజ్ అవుతున్నారు అనేది సోషల్ మీడియా కామెంట్స్‌ను చూస్తే అర్థం అవుతుంది.

**సోనమ్ కపూర్ హీరోయిన్‌గా**

హీరోయిన్‌గా సోనమ్ కపూర్ సినిమాలు గతంతో పోల్చితే తగ్గించింది. 2019 సంవత్సరం వరకు వరుస సినిమాలు చేసిన సోనమ్ కపూర్ పెళ్లి తర్వాత తగ్గించింది అనేది అభిమానుల కంప్లైంట్. హీరోయిన్‌గా సోనమ్ కపూర్ వరుస సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. కానీ ఆమె నుంచి మాత్రం సినిమాలు అంతగా రావడం



లేదు. 2023 లో బ్లైండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. అయినా కూడా నటిగా మంచి మార్కులు తెచ్చి పెట్టింది. ఆ వెంటనే ఒకటి రెండు సినిమా ఆఫర్లు వచ్చాయట. కానీ ఆమె మాత్రం సున్నితంగా తిరస్కరించిందని సమాచారం. రెండో ప్రెగ్నెన్సీ కారణంగా సోనమ్ కపూర్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. త్వరలోనే ఆమె రెండో బేబీకి జన్మనిచ్చిన తర్వాత సినిమాల్లో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

**అనిల్ కపూర్ కుమార్తె సోనమ్ కపూర్**

బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో అనిల్ కపూర్ కుమార్తె అయిన సోనమ్ కపూర్ మొదట్లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసింది.

సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన సావరియా సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. 2007 సంవత్సరంలో ఆ సినిమా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దాంతో సోనమ్ కపూర్ వెనక్కి తిరిగి చూసుకోనవసరం రాలేదు. బాలీవుడ్‌లో దాదాపు అందరు స్టార్ హీరోలకు జోడీగా నటించడం ద్వారా స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. ఎన్నో అవార్డులు, రికార్డ్‌లను సొంతం చేసుకున్న హీరోయిన్‌గానూ సోనమ్ కపూర్ నిలిచింది. ఆకట్టుకునే అందంతో పాటు, నటిగానూ సోనమ్ కపూర్ తన సినిమాలతో మెప్పించడం జరుగుతుంది. అందుకే ఈమె సినిమాలను అభిమానించే వారు చాలా మంది ఉంటారు. సెకండ్ ప్రెగ్నెన్సీ తర్వాత సోనమ్ మళ్లీ బిజీ కావాలని అంతా కోరుకుంటున్నారు. మరి ఆమె ఉద్దేశం ఏంటో చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com